



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక　PEN POWER TELUGU DAILY　ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11　సంచిక :179　పేజీలు : 12　సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)　ప్రచురణ : విశాఖపట్నం　బుధవారం 5 మార్చి 2025　వెల : 5/-రూ॥

VOLUME :11　ISSUE :179　PAGES : 12　EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )　PUBLISHED : VISAKHAPATNAM　WED 5 MARCH 2025　PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## ‘తల్లికి వందనం’ పథకంపై త్వరలోనే గైడ్ లైన్స్

- ‘తల్లికి వందనం’ పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామన్న మంత్రి
- పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం
- ఈ పథకానికి బడ్జెట్ 2025-26లో రూ.9,407 కోట్లు కేటాయించినట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం ‘తల్లికి వందనం’ పథకాన్ని త్వరలోనే అమలుచేయనుందని, ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ ను త్వరలోనే ప్రకటిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తల్లికి వందనం పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

వివరాలు 2లో..



# కూటమి గెలుపు రాష్ట్ర పునర్నిర్మాణానికి సంజీవని

- ఆ ఇద్దరూ రెండో ప్రాధాన్యత ఓటు అవసరం లేకుండా గెలిచారు: సీఎం చంద్రబాబు
- రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల విజయం
- టీడీపీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సభ
- మరోసారి చరిత్ర సృష్టించామన్న చంద్రబాబు
- ఇంత మెజారిటీ తానెప్పుడూ చూడలేదని వెల్లడి
- కలిసి పనిచేస్తే ఇలాంటి అనూహ్య ఫలితాలే వస్తాయని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్: రాష్ట్రానికి రూ.6.5లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, తద్వారా దాదాపు 5లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్ ఘన విజయం సాధించిన సందర్భంగా మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కూటమి అభ్యర్థుల గెలుపు రాష్ట్ర పునర్నిర్మాణానికి సంజీవనిగా పనిచేస్తుందన్నారు. “గతంలో 3 రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడారు. అసాధ్యమనుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ సుసాధ్యమైంది. విశాఖ రైల్వేజోన్ పూర్తి చేసుకున్నాం. రూ.1.9లక్షల కోట్లతో ఎన్టీపీసీ, జెన్‌కో ప్లాంటు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అందరూ కలిసి పనిచేయాలి. అందరూ కలిసి పనిచేసినప్పుడు ఫలితాలు అనూహ్యంగా ఉంటాయి. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలని తెదేపా కార్యకర్తలకు పిలుపునిచ్చాం. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కలిశాం.. స్వప్రయోజనాలు లేవు. మూడు పార్టీలు కలిసి సమైక్యంగా పనిచేశాం. మూడు పార్టీల ఐకమత్యం శాశ్వతంగా ఉండాలి. ఒకరికొకరు గౌరవించుకొనే సంప్రదాయానికి శ్రీకారం చుట్టాలి. మూడు పార్టీలు ప్రజల్లో ఉంటే భవిష్యత్తులో ఏ పార్టీకి అవకాశం ఉండదు. త్వరలోనే తల్లికి వందనం అమలు చేస్తాం” అని సీఎం వివరించారు.

**గోదావరి ఒక్కటే తెలుగు ప్రజలకు శ్రీరామరక్ష**

గోదావరి నీళ్లు పోలవరం నుంచి బనకచర్లకు తీసుకెళ్తా అని చెప్పా. సముద్రంలోకి పోయే నీళ్లు తీసుకెళ్తామంటే ఒక పార్టీ రాజకీయం చేస్తోంది. తెలుగుజాతి కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశం. నాకు రెండు ప్రాంతాలు సమానం.. రెండు కళ్లు అని చెప్పా. సముద్రంలోకి వృథాగా పోయే జలాల్ని కరవు ప్రాంతాలకు తీసుకెళ్తానంటే కొంత మంది రాజకీయం చేస్తున్నారు. ఒకరు మాట్లాడితే తాము వెనకబడిపోతామేమోనని మరికొందరు మాట్లాడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును నేను ఎప్పుడూ వ్యతిరేకించలేదు. గోదావరిపై ప్రాజెక్టులు కట్టండి.. నీళ్లు తీసుకోండి. గోదావరి ఒక్కటే తెలుగు ప్రజలకు శ్రీరామరక్ష. సముద్రంలోకి పోయే నీళ్లు కరవు ప్రాంతానికి తీసుకెళ్తే ఎవరూ బాధపడనక్కర్లేదు. గంగ, కావేరి నదులను అనుసంధానం చేయాలి.

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత కూటమి నేతలు మాట మార్చారు

- ఎవరు గెలిస్తే వారు తమ అభ్యర్థి అని చెప్పుకుంటున్నారని అమర్ నాథ్ విమర్శ
- ఓటమిని హుందాగా ఒప్పుకోవాలని హితవు
- ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత కూటమి నేతలు మాట మార్చారని వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ విమర్శించారు. ఉద్యోగుల కడుపు మంటకు నిన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే

వివరాలు 2లో..

## విద్యుత్ ఛార్జీలను పెంచిన పాపం జగన్ దే

- వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్న గొట్టిపాటి రవి
- ఛార్జీలు వాళ్లే పెంచి, వాళ్లే ధర్నాలు చేస్తున్నారని విమర్శ
- కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:విద్యుత్ ఛార్జీల పెంపు పాపం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిదేనని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 9 సార్లు

వివరాలు 2లో..



## అలిపిరి మెట్ల మార్గంలో చిరుత కలకలం

- రెండేళ్ల కిందట అలిపిరి నడక మార్గంలో బాలికను చంపేసిన చిరుత
- ఈ మార్గంలో తరచుగా చిరుతపులుల సంచారం
- భయాందోళనలకు గురవుతున్న భక్తులు



పెన్ పవర్ డెస్క్: రెండేళ్ల కిందట తిరుమల అలిపిరి మెట్ల మార్గంలో ఆరేళ్ల బాలికను చిరుత పులి చంపేసిన ఘటన తర్వాత కాలినడకన కొండపైకి వెళ్లే వారు అప్రమత్తంగా

వివరాలు 2లో..

## వనతారాలో పర్యటన... పులి పిల్లలకు పాలు తాగించిన ప్రధాని మోదీ...

- గుజరాత్ లో 3 వేల ఎకరాల్లో వనతారా వన్యప్రాణి సంరక్షణ కేంద్రం
- అన్నీ తానై చూసుకుంటున్న అనంత్ అంబానీ
- వనతారాలో వింతలు, విశేషాలు తిలకించిన ప్రధాని మోదీ



పెన్ పవర్ డెస్క్:రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ కలల ప్రతిరూపం... వనతారా కృత్రిమ అభయారణ్యం. ఇక్కడ రకరకాల జంతు జాతులు, పక్షి జాతులు మనుగడ సాగిస్తున్నాయి. ముఖ్యంగా, గాయపడిన, వ్యాధుల బారిన పడిన జంతువులకు, పక్షులకు చికిత్స అందిస్తూ, వాటిని

వివరాలు 2లో..

## పోసానిపై మరో కేసు - గుంటూరు జైలు నుంచి ఆదోనికి తరలింపు



- పోసానిని వెంటాడుతున్న వరుస కేసులు
- ఆదోని త్రీ టౌన్ పీఎస్ లో పోసానిపై మరో కేసు
- పీటీ వారెంట్ పై పోసానిని అదుపులోకి తీసుకున్న ఆదోని పోలీసులు

పెన్ పవర్ డెస్క్:సినీ నటుడు పోసాని కృష్ణమురళిని వరుస కేసులు వెంటా డుతున్నాయి. రోజుకు ఒక జైలు అన్నట్టుగా ఆయన జీవితం మారిపోయింది. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నరసరావుపేట పీఎస్ లో నమోదైన కేసులో పోసాని గుంటూరు జైల్లో ఉన్నారు.

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికలు.. మరో కూటమి అభ్యర్థి ఘన విజయం

- ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీగా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం
- పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులపై గెలుపు
- ఇంత గొప్ప విజయం సాధించినందుకు సంతోషంగా ఉందన్న పేరాబత్తుల
- ఇప్పటికే ఉమ్మడి కృష్ణా-గుంటూరు ఎమ్మెల్సీగా ఆలపాటి రాజా ఎన్నిక

పెన్ పవర్ డెస్క్:ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీగా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులపై గెలుపొందారు. ఏడో రౌండ్ ముగిసేసరికి 70వేల ఓట్ల వ్యత్యాసం ఉంది. ఎనిమిదో రౌండ్ కౌంటింగ్ కొనసాగుతోంది. ఇది పూర్తయితే మెజార్టీలో స్వల్ప

వివరాలు 2లో..



## నేడు, రేపు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

- 5న ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ పయనం
- ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ
- అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు తిరుగు పయనం
- 6న ఉదయం దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- ఆ రోజు మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖ నుంచి మళ్లీ ఢిల్లీకి చంద్రబాబు



వివరాలు 2లో..

## ఐపీఎల్ మ్యాచ్‌లకు విశాఖ స్టేడియం సిద్ధం... కార్పొరేట్ బాక్సులతో కొత్త హంగులు

- వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో మార్చి 24, 25 తేదీల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు
- స్టేడియాన్ని పరిశీలించిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్
- ఐపీఎల్ మ్యాచ్‌లకు సంబంధించి ఏర్పాట్లపై కేశినేని సంతృప్తి



పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నంలోని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్-విశాఖపట్నం జిల్లా క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ స్టేడియం (ఏసీఏ-వీడీసీఏ)లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఈరోజు విజయవాడ ఎంపీ,

వివరాలు 2లో..

## దశాబ్దాల చరిత్ర ఉన్న విశాఖ లైట్ హౌస్ ను కూల్చేస్తారా?



వివరాలు 2లో..

- 1902లో విశాఖ లైట్ హౌస్ నిర్మాణం
- 1962లో సేవలకు దూరమైన లైట్ హౌస్
- ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న వైనం

## ఎడిటర్ వ్యూ

# జీడీపీతో పాటు తలసరి ఆదాయం పెరగాలి

విదేశాలతో దౌత్యసంబంధాలు, వాణిజ్య వ్యూహాలు వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి సహకరిస్తున్నాయి. కొన్ని దేశాలు స్వతంత్రంగా ఎదుగుతున్నాయి. కొన్ని దేశాలు ఇతర దేశాల బలహీనతలను ఆసరాగా చేసుకుని, ఆయుధాల వ్యాపారం చేస్తూ, ఇతర దేశాల సంపదను కొల్లగొడుతూ, తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకుంటున్నాయి. భారతదేశం అనాదిగా విదేశీయుల దౌర్జన్యానికి, దోపిడీకి గురవుతున్నా, నిరంతరం న్యాయంగా జీవించడానికే ప్రాధాన్యతనిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం తర్వాత భారత ఆర్థిక స్థితిగతుల్లో ఎన్నో మార్పులు సంతరించుకున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారింది. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నించడం శుభపరిణామం.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల విషయంలో భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించడంవలన భారత్ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందోనని పలువురు మేధావులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా రెసిప్రోకల్ టారిఫ్‌ల వలన భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోదని ఆర్థిక విశ్లేషకులు గణాంకాలతో సహా వివరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్థిక మందగమనం వలన అనేక దేశాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో భారత్ కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభం చవిచూస్తున్న తరుణంలో భారత్ ఆర్థికంగా ఎదగడం ఎలా సాధ్యమయిందో, ఏయే రంగాలు అత్యధికంగా ప్రజలకు ఉపాధి కలిగిస్తున్నాయో, భవిష్యత్తులో భారత్‌ను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో కూలంకషంగా చర్చించాలి.భారతదేశంలో అపారమైన సహజ వనరులున్నాయి. ఖనిజ సంపదకు లోటు లేదు. అపారమైన జల సంపద ఉంది. ఎన్నో నదులకు భారతదేశం పుట్టినిల్లు. భారత దేశంలో ఎన్నో పర్యాటక ప్రాంతాలున్నాయి. ఆదాయ వనరులున్నాయి.హిందూ మహా సముద్రం అరేబియా సముద్రం, బంగాళాఖాతం సరిహద్దులుగా 7500 కి.మీ పొడవైన సముద్ర తీరప్రాంతం మనకుంది. మానవ వనరులకు కొదవలేదు. విద్యావంతులకు కొరత లేదు. యువతరం భారతదేశానికి పెద్ద వరం. భిన్నమైన భౌగోళిక స్వరూపాలతో, పచ్చని వ్యవసాయ క్షేత్రాలతో, దాదాపుగా ప్రపంచంలో పండే పంటలన్నీ మన దేశంలో పండుతాయి. అభివృద్ధికి అవసరమైన అన్ని అనుకూలాంశాలు భారతదేశంలో ఉన్నాయి. అయితే పరదాస్యం నుండి విముక్తి పొంది 78 సంవత్సరాలకు దగ్గరవుతున్నా, ఆర్థికంగా బలోపేతమవుతున్నా ఇంకా భారతదేశం వర్ధమాన దేశంగానే పరిగణింపబడడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. అణుశక్తిలోను, అంతరిక్షంలోను భారత్ ముందంజలో ఉంది. మన ఆర్థిక వ్యవస్థ విలక్షణమైన శైలిని కలిగి ఉంది. భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో కొనసాగుతున్న భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ సంస్థల కన్నా, ప్రైవేటు సంస్థలే పటిష్ఠమైన చర్యలతో లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశం స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం, పరిశ్రమలు, తయారీ రంగం, వ్యవసాయం కీలకభూమిక పోషిస్తున్నాయి.భారతదేశం స్థూలజాతీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా తగ్గుతున్నప్పటికీ, నేటికీ భారతదేశంలోని సుమారు సగం మంది జనాభాకు వ్యవసాయమే ఆధారంగా నిలవడం గమనార్హం. బ్యాంకింగ్, టెక్నాలజీ, హోటల్స్, టెలీ కమ్యూనికేషన్ మొదలైనవి సేవా రంగానికి సంబంధించినవి. భారత జిడిపిలో వ్యవసాయం సుమారు 18% కలిగి ఉంది. భారత ఆర్థిక వ్యవస్థలో 13 నుండి 14% వాటాతో తయారీ రంగం గణనీయమైన భూమిక పోషిస్తున్నది. వచ్చే పది సంవత్సరాల్లో భారత్ జిడిపిలో తయారీ రంగం భాగస్వామ్యం 21 శాతానికి చేరుకుంటుందని ఒక అంచనా.ప్రపంచదేశాలన్నీ ఆర్థికంగా కుదేలైపోతున్న సందర్భంలో భారత్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం విశేషం. జాతీయోత్పత్తి గణనీయంగా పెరిగి భారత ఆర్థిక వ్యవస్థ 4.27 ట్రిలియన్ డాలర్లకు చేరుకుని జపాన్‌ను అధిగమించి, సమీప భవిష్యత్తులో 5 ట్రిలియన్ల యుఎస్ డాలర్లకు చేరడం కష్టసాధ్యంకాదని ఆర్థిక పండితుల అంచనా. దశాబ్దకాలం క్రితం వరకు 10వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠవంతమై త్వరలో 5 ట్రిలియన్ల డాలర్ల మార్కును చేరుకుని మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని, 2030 నాటికి ఏడు ట్రిలియన్ల డాలర్లతో అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు దీటుగా మారుతుందనే అంచనాలున్నాయి. భారతదేశం ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ దేశాలతో పోటీపడుతూ, ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏర్పడడం ముదావహం. ఐఎంఎఫ్ డేటా ప్రకారం ఆర్థికపరంగా భారత్ తర్వాత స్థానాలను యునైటెడ్ కింగ్ డమ్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా, బ్రెజిల్ దేశాలు ఆక్రమించాయి. జిడిపి వృద్ధిరేటు దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టతను సూచిస్తున్నది. అమెరికా తలసరి ఆదాయం 89 వేల డాలర్లు కాగా, భారత్ తలసరి ఆదాయం కేవలం 2936 యుఎస్ డాలర్లు (2 లక్షల 55 వేల రూపాయలు)గా అంచనా వేయబడింది. లగ్జెంబర్గ్, సింగపూర్, ఖతార్, ఐర్లాండ్, నార్వే, స్విట్జర్లాండ్‌లు అధిక తలసరి ఆదాయంతో ధనిక దేశాలుగా పేరొందాయి.దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ ఉఆఖ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75-100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు.దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది. రాబోయే నెలల్లోనూ ఇది కొనసాగే అవకాశం ఉంది. దీంతో మా అంచనాలకు ప్రతికూలతలు సృష్టిస్తుందని జోషి అన్నారు.2024-25 మూడవ త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) జీడీపీ వృద్ధి 6.2 శాతానికి పెరిగింది. ఇది రెండవ త్రైమాసికంలో సవరించిన 5.6 శాతం నుంచి పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.5 శాతంగా అంచనా. అయితే 2023-24 ఆర్థిక వృద్ధి రేటును 12 ఏళ్ల గరిష్ట స్థాయి అయిన 8.2 శాతానికి సవరించారు. మరో ముఖ్యమైన పరిణామం ఏమిటంటే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్-జనవరి) మొదటి 10 నెలలకు ద్రవ్య లోటు రూ. 11.70 లక్షల కోట్లుగా ఉంది. ఇది వార్షిక లక్ష్యంలో 74.5 శాతంగా ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సానుకూల సంకేతాలను చూపడంలో ప్రైవేట్ వినియోగం కీలక పాత్ర పోషిస్తోంది. దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి దారితీస్తుంది.

# ఎమ్మెల్సీ ఎన్నికలు.. మరో కూటమి అభ్యర్థి ఘన విజయం

- మొదటి పేజీ తరువాయి

మార్పులు ఉండే అవకాశం ఉంది. ఇక ఇప్పటికే ఉమ్మడి కృష్ణా-గుంటూరు ఎమ్మెల్సీగా ఆలపాటి రాజా ఎన్నికైన విషయం తెలిసిందే. తన విజయం పట్ల పేరాబత్తుల హర్షం ఇంత గొప్ప విజయం సాధించినందుకు సంతోషంగా ఉందని పేరాబత్తుల రాజశేఖరం అన్నారు. కూటమి అభ్యర్థిగా ప్రకటించినందుకు సీఎం చంద్రబాబునాయుడుకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రెండు జిల్లాల పట్టభద్రుల ఓటర్లకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. పట్టభద్రుల హక్కుల సాధన కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువత పట్ల గత ప్రభుత్వం అనాలోచితంగా వ్యవహరించిందని పేరాబత్తుల దుయ్యబట్టారు.

# విద్యుత్ ఛార్జీలను పెంచిన పాపం జగన్ దే

- మొదటి పేజీ తరువాయి

విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శిం చారు. విద్యుత్ ఛార్జీలు వాళ్లే పెంచి, వాళ్లే ధర్నాలు చేసి, వాళ్లే ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని అన్నారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో విద్యుత్ ఛార్జీల పెంపు అంశంపై వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు. తమ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచబోదని గొట్టిపాటి తెలిపారు. వైసీపీ సభ్యులు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది వైసీపీనే అని అన్నారు. రైతులకు పగటిపూట విద్యుత్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

# ‘తల్లికి వందనం’ పథకంపై త్వరలోనే గైడ్ లైన్స్

- మొదటి పేజీ తరువాయి

ఈ పథకానికి బడ్జెట్ 2025-26లో రూ.9,407 కోట్లు కేటాయించి నట్లు మంత్రి తెలిపారు. ఇక మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో వైసీపీ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ బదులిచ్చారు. ‘తల్లికి వందనం’ సహా అన్ని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్న లోకేశ్.. నిరుద్యోగ భృతిపై సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంపై గత వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని విమర్శించారు. చంద్రబాబు నేతృత్వంలో గత టీడీపీ హయాంలో 1.82 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి తీరుతామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

# వనతారాలో పర్యటన... పులి పిల్లలకు పాలు తాగించిన ప్రధాని మోదీ...

- మొదటి పేజీ తరువాయి

జాగ్రత్తగా కాపాడుతుంటారు. గుజరాత్ లోని జామ్ నగర్ వద్ద ఉన్న 3 వేల ఎకరాల స్థలంలో అనంత్ అంబానీ ఒక అద్భుతమైన అరణ్యాన్ని సృష్టించారు. మొత్తమ్మీద ఇది ఒక వన్యప్రాణి పునరావాస కేంద్రం అని చెప్పవచ్చు. తాజాగా వనతారా అడవిని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. అనంత్ అంబానీ స్వయంగా ప్రధాని వెంట ఉండి... ఈ కృత్రిమ అరణ్యంలోని వింతలు, విశేషాలు వివరించారు. ప్రత్యేక ఎన్ క్లోజర్లలో ఉన్న పులులను, సింహాలను ఆసక్తిగా తిలకించారు. ఏనుగులు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలకు ఆహారం అందించారు. పులులు, సింహాల కూనలకు స్వయంగా పాలు తాగించారు. వనతారా సెంటర్ డాక్టర్లు, ఇతర స్టాఫ్ తో ప్రధాని మోదీ ముచ్చటించారు. మోదీ వచ్చే సమయానికి... ఇక్కడి వైద్య కేంద్రంలో ఓ చిరుతకు శస్త్రచికిత్స జరుగుతోంది. మోదీ ఆ శస్త్రచికిత్స జరుగుతున్న తీరును పరిశీలించారు. ఓ ఏనుగుకు ఎంఆర్ఐ స్కానింగ్ జరుగుతుంటే, అక్కడికి కూడా వెళ్లారు. ఇక్కడి వైల్డ్ లైఫ్ రీసెర్చ్ సెంటర్ లోని ల్యాబ్ ను కూడా పరిశీలించారు.

# దశాబ్దాల చరిత్ర ఉన్న విశాఖ లైట్ హౌస్ ను కూల్చేస్తారా?

**పెన్ పవర్ డెస్క్:**విశాఖ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది లైట్ హౌస్. దాదాపు ఆరు దశాబ్దాల పాటు ఈ లైట్ హౌస్ ఎనలేని సేవలను అందించింది. 1903లో లైట్ హౌస్ ను నిర్మించారు. 1962లో అది సేవలకు దూరమయింది. విదేశాల నుంచి వచ్చే నౌకలు విశాఖ తీరానికి చేరుకునేలా ఈ లైట్ హౌస్ ను నిర్మించారు. సముద్రంలో 12 మైళ్ల దూరంలోని నౌకలకు కనిపించేలా ప్రతి 2 నిమిషాలకు ఒకసారి వెలుగులను విరజిమ్మేది. దీనికి గతంలో పలుమార్లు మరమ్మతులు చేశారు. లైట్ హౌస్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో దీన్ని కూల్చేస్తారనే ప్రచారం జరుగుతోంది. విశాఖ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉన్న లైట్ హౌస్ ను పరిరక్షించాలని నగరవాసులు కోరుతున్నారు.

# పోసానిపై మరో కేసు - గుంటూరు జైలు నుంచి ఆదోనికి తరలింపు

- మొదటి పేజీ తరువాయి

మరోవైపు కర్నూలు జిల్లా ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కూడా పోసానిపై కేసు నమోదయింది. దీంతో, ఆదోని త్రీ టౌన్ పోలీసులు గుంటూరు జిల్లా జైల్లో ఉన్న పోసానిని పీటీ వారెంట్ పై అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గుంటూరు నుంచి ఆయనను ఆదోనికి తరలిస్తున్నారు.తొలుత పోసాని రాజంపేట సబ్ జైల్లో ఉన్నారు. ఆ తర్వాత నరసరావుపేట కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది. అయితే తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని... తనను నరసరావుపేట జైల్లో కాకుండా గుంటూరు జైలుకు తరలించాలని పోసాని కోరడంతో జడ్జి అంగీకరించారు. జడ్జి ఆదేశాల మేరకు ఆయనను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఇప్పుడు ఆదోని పోలీసులు ఆయనను ఆదోనికి తరలిస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత కూటమి నేతలు మాట మార్చారు

- మొదటి పేజీ తరువాయి

నిదర్శనమని అన్నారు. ఎవరు గెలిస్తే వారే తమ అభ్యర్థి అని చెప్పుకోవడానికి సిగ్గు లేదా? అని ప్రశ్నించారు. ఓటమిని హుందాగా ఒప్పుకోవాలని సూచించారు. విశాఖలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రఘువర్మ ఓటమి తర్వాత తమకు సంబంధం లేదని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పడం ఆశ్చర్యం కలిగించిందని అమర్ నాథ్ అన్నారు. ప్రభుత్వ పనితీరుకు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని చెప్పారు. ఉద్యోగులు పీఆర్సీ ఇస్తామని మోసం చేశారని, ఏనాడు జీతాలు సరిగా ఇవ్వలేదని దుయ్యబట్టారు. శ్రీనివాసులు నాయుడు కూడా కూటమి తనకు మద్దతు ప్రకటించలేదని చెప్పారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు వైసీపీ దూరంగా ఉందని చెప్పారు. కూటమి పాలనలో రుషికొండ బీచ్ కు అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రభుత్వ చేతకాని చర్యల వల్ల ఉత్తరాంధ్ర జిల్లాలకు తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు.

# నేడు, రేపు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఈ నెల 5, 6 తేదీల్లో మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. 5న ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ పయనమవుతారు. ఆ రోజు ఢిల్లీలో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు చేరుకుంటారు. 6వ తారీఖున ఉదయం తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖ నుంచి మళ్లీ ఢిల్లీకి వెళతారు. అక్కడ వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, రాత్రికి అక్కడే బస చేస్తారు. 7వ తేదీన అమరావతికి చేరుకుని, వెలగపూడి సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశంలో పాల్గొంటారు. చంద్రబాబు అధ్యక్షతన ఈ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుంది.

# ఐపీఎల్ మ్యాచ్‌లకు విశాఖ స్టేడియం సిద్ధం... కార్పొరేట్ బాక్సులతో కొత్త హంగులు

- మొదటి పేజీ తరువాయి

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (కేశినేని చిన్ని) పరిశీలించారు. మార్చి 24, 30 తేదీల్లో ఈ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్‌లకు సంబంధించి ఏర్పాట్లను ఆయన దగ్గరుండి చూశారు. గ్యాలరీలో కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేట్ బాక్సులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఐపీఎల్ జరగబోయే సమయానికి మైదానం సరికొత్త హంగులతో కార్పొరేట్ స్టైల్లో అభిమానులకు కనువిందు చేస్తుందని స్టేడియం సిబ్బంది ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ వెంకటరామ ప్రశాంత్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్ దంతు గౌరు విష్ణుతేజ్ లతో పాటు వైజాగ్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి గెలుపు రాష్ట్ర పునర్నిర్మాణానికి సంజీవని

- మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో మోదీ దేశాన్ని నడిపిస్తున్నారు. తెలుగు జాతిని అగ్రగామిగా చేయాలనేది నా లక్ష్యం. పీవీ నరసింహారావు దేశం దశ, దిశ మార్చే సంస్కరణలు తీసుకొచ్చారు. జాతి, రాష్ట్ర ప్రయోజనాలే నా ప్రయోజనాలు” అని చంద్రబాబు అన్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, అచ్చెన్నాయుడు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# అలిపిరి మెట్ల మార్గంలో చిరుత కలకలం

- మొదటి పేజీ తరువాయి

ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. తరచుగా అలిపిరి నడక మార్గంలో చిరుత పులులు దర్శనమిస్తుం డడంతో భక్తులు భయాందోళనలకు గురవుతున్నారు.

తాజాగా, మరోసారి మెట్ల మార్గంలో చిరుత కలకలం రేగింది. అర్ధరాత్రి దాటాక ఒంటి గంట సమయంలో గాలి గోపురం వద్ద చిరుతపులి కనిపించింది. అది ఓ పిల్లిని వేటాడి అడవిలోకి తీసుకెళ్లింది. ఈ మేరకు సీసీ కెమెరాల్లో రికార్డయింది. గత రాత్రి తిరుపతిలోని జూ పార్క్ రోడ్డులోనూ చిరుతపులి కనిపించినట్టు తెలిసింది. కాగా, టీటీడీ రాత్రి 10 గంటల తర్వాత నడక మార్గాల్లో భక్తులను అనుమతించడంలేదు. అటు, 12 ఏళ్ల లోపు చిన్నారులను మధ్యాహ్నం 2 గంటల లోపే నడక మార్గంలో తీసుకెళ్లేందుకు అనుమతిస్తున్నారు.

## ఎ.యు.ని సందర్శించిన మహా బోధి సొసైటీ జనరల్ సెక్రెటరీ



ఎ.యు.పెన్ పవర్, మార్చి 4 :ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని బెంగళూరులోని మహాబోధి సొసైటీ జనరల్ సెక్రెటరీ బౌద్ధ బిక్షువు ఆనంద తీర మంగళవారం ఉదయం సందర్శిం చారు.. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాల యంలో ఏర్పాటు అవుతున్న బౌద్ధ ధ్యాన కేంద్రం ప్రగతిని వైస్ చాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ కు వివరించారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆచార్య రాజశేఖర్ కు ఆశీస్సులను అందజేశారు.నేటితరం యువత తీవ్రమైన ఒత్తి డి, మానసిక సమస్యలతో ఇబ్బందులు పడు తున్నారని వీటికి పరిష్కారాల చూపి దిశగా ఈ ధ్యాన కేంద్రం పనిచేయాలని వైస్ చాన్సలర్ ఈ సందర్భంగా వారిని కోరారు. జ్ఞాన కేంద్రం పను ల ప్రగతి తదితర అంశాలను తెలుసుకున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

## ప్రభుత్వ పని తీరుకు ఎమ్మెల్సీ
# ఎన్నిక ఫలితం నిదర్శనం





**మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ , మార్చి 04** :మద్దిలపాలెం, కృష్ణ కాలేజ్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి గుడివాడ అమ ర్నాథ్ మాట్లాడుతూ ఫలితాలు తరువాత టి డిపి మంత్రులు నేతలు ప్రకటనలు చూసి ఆశ్చ ర్యం వేసింది. రఘు వర్మ ఓటమి తరువాత మాకు సంబంధం లేదని అచ్చెం నాయుడు చెపుతున్నారు. కూటమి నేతలకు మాట మార్చడానికి సిగ్గు ఉందా. ప్రభుత్వ పని తీరుకు ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం నిదర్శనం. విద్య శాఖకు హెడ్ ముఖ్యమంత్రి కుమారుడు లోకేష్. ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తామని మోసం చేశారు. ఏనాడు జీతాలు సరిగా ఇవ్వలేదు. ఉద్యోగుల కడుపు మంటకు నిన్నటి ఫలితాలు నిదర్శనం. రిగ్గింగ్ కు పాల్పడి పట్టబద్రుల ఎన్నికల్లో విజయం సాధించారు. ఓటమిని హుందాగా ఒప్పుకొండి. ఎవరు గెలిస్తే వారే మా అభ్యర్థి అని చెప్పడం ఎంత దారుణం. కూటమి తరుపున మా అభ్యర్థి రఘు వర్మ అని అనేక సార్లు కూటమి నేతలు చెప్పారు. ఏ రోజు శ్రీనివాసుల నాయుడు మా అభ్యర్థి అని కూటమి నేతలు ప్రకటించలేదు. శ్రీనివాసుల నాయుడు కూటమి తనకు మద్దతు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. బాబాయి శ్రీనివాసుల నాయుడు అంటున్నారు. అబ్బాయి రఘు వర్మ అంటున్నారు. అచ్చం నాయుడు, రాంమోహన్ నాయుడు చెప్పిన దాంట్లో ఎవరి మాట నిజం. ఎవరికో పుట్టిన బిడ్డకు మీరు పేరు పెట్టవద్దు. కూటమి పాలనలో బ్లూ ఫ్లాగ్ బీచ్ అనే దాన్ని ఎత్తేసింది. ప్రభుత్వ చేతగాని చర్యలు వలన ఉత్తరాంధ్ర జిల్లాలు నష్టపోతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు వైఎస్ఆర్సీపీ దూరంగా ఉంది.

ఈ సమావేశం లో నియోజకవర్గ సమన్వయక ర్తలు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , పార్టీ కార్యాల యం పర్యవేక్షకులు రవి రెడ్డి, పార్టీ ముఖ్య నాయుకులు మొల్లి అప్పారావు , గండి రవి కుమార్ , జిల్లా అధికార ప్రతినిధి పళ్ళ దుర్గ , మంచాల మల్లేశ్వరి , అనుబంధం విభాగాల అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, బోని శివ రామ కృష్ణ, మాజీ జోనల్ విభాగం ఇన్ ఛార్జ బి.పద్మవతి తదితరాలు పాల్గొన్నారు.

## ఈ.వీ.ఎం.లను తీసి బ్యాలెట్ పెట్టాలి !

**ఏళ్ల తరబడిలక్షల కేసులు పెండింగ్లో ఉన్నాయి**

**దేశంలోని న్యాయవ్యవస్థపై పోరాటం చేస్తా.**

**ట్రంప్ భేటీతో మోడీ విశ్వగురు కాదని తెలిపో యింది**

**ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కే.ఏ.పాల్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 4** :దేశంలోని న్యాయ వ్యవస్థపై త్వరలో పోరాటం చేయబోతున్నట్లు ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ. పాల్ ప్రకటించారు. మంగళవారం మధ్యా హ్నం అశీల్ మెట్ట దగ్గరలోని కే.ఏ పాల్ కన్వెన్షన్ సెంటర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏళ్ల తరబడి న్యాయస్థానాల్లో లక్షల కేసులు పెండింగ్లో ఉన్నాయని, కోర్టుల తీర్పుల విషయం లో సత్వర న్యాయం జరగడం లేదని, తెలంగా ణ హైకోర్టు మానభంగం విషయంలో ఆర్డర్ ఇవ్వ డం లేదని ఈ మేరకు గుర్తు చేశారు. త్వరలో హ్యూమన్ రైట్స్, ఫండమెంటల్ రైట్స్, ఇండివి డ్యువల్ రైట్స్ తో భారత న్యాయవ్యవస్థపై పో రాటం చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ లో హత్యలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయని, ఇంత జరుగుతున్న రేవంత్ రెడ్డి హెూమ్ శాఖ మంత్రిని నియమించలేదని తెలిపారు. ఎమ్మె ల్సీ ఎన్నికల్లో ఇక్కడ కూటమి ఓడిపోయిందని, డబ్బులు ఖర్చు పెట్టి కృష్ణ గోదావరి జిల్లాలో కూటమి ఎమ్మెల్సీ సీటు గెలిచిందని ఆరోపించా రు. జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం పోరాటం చే స్తూ అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించాలని పాల్ విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించినందుకు నటుడు పోసాని కృష్ణమురలిపై 14 కేసులు వేసారని, మరి పవన్ కళ్యాణ్ ని తిట్టి రోడ్డుపై నడిపిస్తానని అన్న వారి మీద కేసులు పెట్టరా అని అడిగారు. త్వరలో నాని రోజాని అరెస్ట్ చేస్తారని, ఆ తర్వాత జగ న్మోహన్రెడ్డిని అరెస్టు చేస్తారని చెప్పారు. 30 వేల మంది మహిళలు మిస్ అయ్యారని, నిరుద్యోగు లకు ఉద్యోగాలని చెప్పి పవన్ ప్రజలను మోసం చేశారన్నారు. విదేశాల్లో లక్షల కంపెనీలు ఉన్నా యని, వాటిని తీసుకువస్తానని చెప్పిన చంద్ర బాబు ఒప్పుకోవడం లేదన్నారు. ఆదాని అంబా నీల కంపెనీలు మాత్రమే అని మోడీ అంటున్నా రని, ఇతర కంపెనీలు రాకపోతే నిరుద్యోగ సమ స్య ఎలా పరిష్కారం అవుతుందన్నారు. కూట మి, వైసీపీ తెలుగు ప్రజలను మోసం చేశాయని, రెండు రాష్ట్రాల ప్రజలకు ప్రజాశాంతి పార్టీయే దిక్కని ఆయన స్పష్టం చేశారు. అమెరికా తర్వా త అగ్ర దేశాలైన జర్మనీ, యూకే, కెనడా వంటి దేశాలు ఉక్రేనియన్ కి మద్దతు తెలుపుతున్నా యన్నారు. యుద్ధాలు ఆపు తున్నానని మోడీ అంటారని, ఎక్కడైనా ఆపారా అంటూ ఆయన యుద్ధాలను పెంచుతున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ మతాల మధ్య యుద్ధం పెడుతు న్నారని, మణిపూర్ లోని మహిళలను వివస్త్ర లను చేసి చంపుతున్నారన్నారని విచారం వ్య క్తం చేశారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి కెసిఆర్, కేటీఆర్, పవన్ కళ్యాణ్, ఎవరైనా నాతో డిబేట్ కి రాగలరా అని సవాల్ విసిరారు. విశ్వగురు అని చెప్పుకుంటున్న మోడీ విశ్వగురువు కాదని ట్రంప్ తో భేటీ అయినప్పుడు తెలిపోయింద న్నారు. ఇటీవల ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి 90 సీట్లు వరకు వచ్చాయని, ఈవీఎంల వలన 11 వచ్చాయని, పవన్ కి 21 సీట్లు వచ్చాయని ఆరోపించారు. ఈవీఎంలను తీసి బ్యాలెట్ ద్వా రా ఎన్నికలు పెడితే అసలు రంగు తెలిసిపోతుం ది అన్నారు. దేశాన్ని మోడీ, అమిత్ షా నుండి కాపాడుతానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చా రు. దేశాన్ని రక్షించడానికి అన్ని రాజకీయ పార్టీ ల నాయకులు మోడీని ఎదుర్కోవాలని కోరు కుంటున్నానని తెలిపారు.

## సంక్షేమము,అభివృద్ధి, ప్రజలకు చేరువుగా అందేందుకు





- గ్రామ, వార్డు సచివాలయాలు సర్వే వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 04.** : సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువుగా అందించేందుకు గ్రామ, వార్డు సచివా లయాల ద్వారా నిర్వహిస్తున్న వివిధ రకాల స ర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారుల ను ఆదేశించారు. గ్రామ మరియు వార్డు సచివా లయాల కీలక కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష సమావేశం జరిగింది. గ్రామ, వార్డు సచివాల యాల ద్వారా చేపట్టాల్సిన పలు సర్వేల పురోగ తిపై సమీక్షించారు. పీ 4 సర్వే, మిస్సింగ్ హౌస్ హెూల్డ్ డేటా, ఎంఎస్ఎంఈ సర్వే, వర్క్ ఫ్రం హెూ మ్, హౌస్ ఇమేజ్, జియో కోఆర్డినేట్లు , తోలు కళాకారుల సర్వే లను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు వేగంగా పూర్తిచేయాలని ఆదేశిం చారు. ఆధార్ లేని పిల్లలని గుర్తించాలన్నారు. పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు . ఎంపీడీవోలు, మున్సిప ల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో సర్వే ధృవీకరించా లని సూచించారు.లబ్ధిదారులకు అవగాహన కల్పించి సర్వే పురోగతిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేలు సమర్థంగా నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వేగంగా అందించవచ్చునని అని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో డిఎల్డిఓ ఉషారాణి, జోనల్ కమిషనర్లు హాజరయ్యారు.ఎంపీడీవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## పేదల బియ్యం తరలిస్తూ పట్టుబడ్డ మాఫియా





**గాజువాక పెన్ పవర్, మార్చి 04** :పారిశ్రామిక ప్రాంతం గాజువాక పెదగంట్యాడ ప్రాంతంలో అనధికారికంగా తరలిస్తున్న పేదల బియ్యం పట్టుకున్న సివిల్ సప్లై అధికారులు. గెంబలి సన్యాసిరావు 900 కేజీల పేదల బియ్యాన్ని ఆటోలో తరలిస్తూ తనిఖీ తనిఖీలలో సివిల్ సప్లై సర్కిల్ 3 అధికారులకు చిక్కాడు . ఇతలపై 6%ఋ% కేసు నమోదు చేసి సరుకును స్వాధీనపరుచుకున్నారు చమ గతంలో ఇతనిపై పలు కేసులు ఉన్నప్పటికీ యదేచ్ఛగా తల వ్యాపార కార్యకలాపాలలో నిరాటంకంగా కొనసాగిస్తున్నాడు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని పిడిఎస్ ఆక్ట్ పెట్టి 7ఎ కేసులు బుక్ చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి రేషన్ పథకం అభాసు పాలవుతుంది. పథకంలో లోపభూష్టంగా ఉండడంతో వీధికొక పుష్పరాజ్ తయారయ్యి యదేచ్ఛగా పేదల బియ్యాన్ని పేదల కడుపు కొట్టి తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్ముతూ విదేశాలకు ఎగుమతి చేస్తూ కోట్లు కొల్లగొడుతున్న మాఫియాలో అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని చెప్పకనే చెప్పొచ్చు వీరిపై పలు ఆరోపణలు,విమర్శలకు దారితీస్తుంది. ఇంటింటి రేషన్ పథకం ద్వారా ఎం డి యు వ్యవస్థను తీసుకువచ్చిన ప్రభుత్వం పథకం విఫలమైనప్పటికీ ఎందుకు కొనసాగిస్తుందో ఇప్పటికీ ఎవరికి అర్థం కావడం లేదు . కిలో రూపాయి బియ్యానికి ఎందుకంత వ్యయమని పలువురు మేధావులు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాతకాలపు సామెత పావలా కోడికి ముప్పావాల మసాలా అన్నట్టుగా ఉంది . వీటిపై ఎందుకు అంత తర్జునా బర్ధనలు పడటం ఏమిటో మేధావులు సైతం తలలు పట్టుకుంటున్నారు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కీలక పాత్ర వహిస్తూ నిత్యావసర సరుకులను ప్రజలకు సక్రమంగా నిర్ణీత తేదీలలో పంపిణీ చేస్తే పలువురు రాష్ట్ర దేశ ప్రముఖులచే ప్రశంసలు అందుకున్నప్పటికీ ఎందుకీ వ్యవస్థను తీసుకొచ్చారని పలువురు సూటిగా ప్రశ్నిస్తున్నారు నగదు బదిలీ ప్రభుత్వం చేపడుతుందో లేదో తెలియదు గాని ఎండియూ వ్యవస్థ ద్వారా వాహనదారులు సరుకుల సరుకుల పంపిణీ చేయడానికి విముఖత చూపుతో డబ్బులు తీసుకెళ్లండి అని బలవంతంగా కార్డుదారులను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారు అధికారులకు సమగ్రమైన పట్టు లేకపోవడంతో వారిని ఎట్లు విలువరించాలోతెలియక వారిపై ఎటువంటి కేసులో పెట్టాలో కూడా తెలియక నిస్తేజంగా ఉండి పోతున్నారు. ఇది అలుసుగా తీసుకొని వారు మరింత చెలరేగిపోతున్నారు ఎప్పటికప్పుడు ఒక్కొక్క బస్తా బియ్యాన్ని బ్లాక్ మార్కెట్టుకు తరలిస్తూ రెండు చేతుల ఆర్థిస్తున్నారు ఒక చేత్తో ప్రభుత్వం ద్వారా 21 వేల వేతనం బియ్యం అమ్మకాలు కొనుగోలు తో మరొక సంపాదన తోడు వేడి నీటికీ చల్ల నీరు తోడు అన్నట్టు రెండు చేతుల లక్షల సంపాదిస్తూ తమల్ని ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ బియ్యం అక్రమ రవాణా అరికట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం..





**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 4:** రక్తదానం ప్రాణదానం తో సమానమైనదని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. మంగళవారం లైన్ మేన్ దివాస్ పురస్కరించుని ఎ పి డి సి ఎల్ ఆధ్వర్యంలో కార్యాలయ వద్ద నిర్వహించిన 'నేను సైతం ' రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు రక్త దానం చేయడం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చున్నారు. రక్త దానంకి మించిన దానం లేదని పేర్కొన్నారు. ప్రతీ ఆరు మాసాలకు రక్తదానం చేయవచ్చని అపోహలు వీడి రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రోగులకు ప్రమాదకర సమయంలో రక్తం కోసం ఆశ్రయిస్తున్నారని తెలిపారు. రక్త నిల్వలు అందుబాటులో ఉంచేందుకు జిల్లాలో నాలుగు బ్లడ్ బ్యాంక్ లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని అందించేందుకు జిల్లాలో రక్త నిల్వలు పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు మరిన్ని రక్త దాన శిబిరాలు నిర్వహించాలని, యువత రక్తదానం చేసేందుకు ముందుకువచ్చి సేవాభావం పెంపొందించుకోవాలని కోరారు. రక్త దాన శిబిరంలో దాతల నుంచి 89 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు మెడికల్ ఆఫీసర్ తెలియజేశారు. అనంతరం రక్త దానం చేసిన దాతలకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. అంతకు ముందు విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ స్వయంగా మొక్కలను నాటారు. మొక్కల సంరక్షణకు అందరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏ పి ఈ పి డి సి ఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కె.చలపతి రావు, కార్యనిర్వహక ఇంజనీర్ కె. గోపాల్ రావు నాయుడు, జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డా,వాగ్దేవి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా,రాజ్ ప్రేమ్, డి ఎల్ వో డా,వినోద్, డిప్యూటీ ఈ ఈ సీహెచ్.వెంకట రమణ, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# భూ యజమానుల సమక్షంలో రీ సర్వే...




**కురుపాం /(గరుగుబెల్లి), పార్వతీ పురం, పెన్ పవర్, మార్చి 4:** భూ యజమానుల సమక్షంలో రీ సర్వే ను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గరుగుబెల్లి మండలంలోని పైలెట్ గ్రామంగా దళై వలస లో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియను పరిశీలించారు. రైతులతో ముఖా ముఖి నిర్వహించారు. రీ సర్వేలో గ్రామ భూ విస్తీర్ణం, ఇప్పటి వరకు పూర్తి చేసిన సర్వే, ఇంకా చేపట్టనున్న సర్వే వివరాలను తాసిల్దార్ పి.బాల ను అడిగితెలుసుకున్నారు . భూమి కొలతలు వేసేముందు రైతులకు ఫాం -19 నోటీసులు ఇస్తున్నది, లేనిది, అడంగల్ లోని రైతుల పేరు మీద ఉన్న భూమి విస్తీర్ణం కచ్చితంగా కొలతలు వేస్తున్నారా, లేదా అనే విషయాలపై ఆరా తీశారు. భూ యజమానులకు నోటీసులు జారీ చేసి వారి సమక్షంలోనే కొలతలు వేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో 676 ఎకరాల్లో సర్వే పూర్తికావాల్సి ఉండగా, 573 ఎకరాలు సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నోటీసులు అందించి వారి సమక్షంలోనే రోవర్ సహాయంతో ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి రైతులకు భూమిని అప్పగించాలని సూచించారు. సర్వేలో లోపాలు, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని భూ యజమానులకు కోరారు. రీ సర్వే కొలతలలో తేడా రాకుండా రైతులు చూసుకోవాలని కోరారు. సర్వేలో పొరపాట్లకు తావివ్వరాదని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. గ్రామ కంఠం భూమి గుర్తించి హద్దులు నిర్ణయించాలన్నారు. చెరువు ఆక్రమణలను ఉపేక్షించేది లేదని, ఎక్కడైనా దురాక్రమణలు ఉంటే తొలగించేందుకు చర్యలుతీసుకోవాలని తాసిల్దార్ కు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఈ ఓ పీఆర్డి గోపాల్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వి ఆర్ ఓ వి.శ్రీనివాస్, సర్వేబృందం, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## సచివాలయడిజిటల్ అసిస్టెంట్ మూడురోజులు గా విధులకు డుమ్మా

● సచివాలయం కంప్యూటర్ ఎత్తుకొని వెళ్లే ప్రయత్నం




**చింతపల్లి పెన్ పవర్ మార్చి 04 :** చింతపల్లి మండలం బెన్నవరం సచివాలయంలో వివిధ ధ్రువీకరణ పత్రాలు పొందెందుకు గడిచిన మూడు రోజుల నుంచి సచివాలయం చుట్టూ తిరిగి, విసిగితిన బెన్నవరం పంచాయతీ కి చెందిన వట్టి భూసుల గ్రామానికి చెందిన యువకుడు సచివాలయం వ్యవస్థ పై అసహనానికి గురైన సచివాలయం కంప్యూటర్ ఎత్తుకొని వెళ్లే ప్రయత్నం చేశాడు. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి గడిచిన మూడు రోజుల నుంచి సచివాలయం చుట్టూ తిప్పించుకుంటున్నాడని, తనకు కావలసిన ధ్రువపత్రాలను మంజూరు చేయడంలో విఫలం చెందాడని మనస్థాపానికి గురైన యువకుడు కంప్యూటర్ పట్టికళ్ళే విధంగా నిరసన వ్యక్తం చేశాడు. గత వైకాపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయం ద్వారా ప్రజలకు అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రజలకు కావలసిన వివిధ ధ్రువపత్రాలు మంజూరు చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశించినప్పటికీ, కూటమి ప్రభుత్వం ఆదేశాలను డిజిటల్ అసిస్టెంట్ బేఖాతరు చేశారని చెప్పడానికి ఇది నిదర్శనమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి సచివాలయ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేయాలని బెన్నవరం పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ పనులను పరిశీలించిన విజిలెన్స్ ఎస్పీ..




**కురుపాం/ పాచిపెంట, పెన్ పవర్, మార్చి - 04:** విజిలెన్స్ డిజి .హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా మరియు అమలు విభాగం ఎస్పీ బర్ల ప్రసాదరావు గారి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ చేపట్టిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు యొక్క పనుల పరిశీలనలో భాగంగా పాచిపెంట మండలం గురువునాయుడుపేట్ పరిధిలో నిర్మాణములో ఉన్న పాఠశాలను పరిశీలించడం జరిగింది. పనుల పరిశీలనకు విచ్చేసిన ఎస్పీ, ఆమోదము పొందిన ప్లాన్ల ప్రకారం నిర్మాణములు జరుగుతున్నది లేనిది తనిఖీ చేస్తున్నామని, నాణ్యత పరీక్షలు చేసిన పిదప పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని పేర్కొన్నారు. తనిఖీల లో విజిలెన్స్ డిఇ సత్యన్నారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఇఇ మణిరాజు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్.తేడబరికి సురేష్

పదవ తరగతి విద్యార్థులకు డాక్టర్.తేడబరికి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్లాంకులు పెన్లు పంపిణీ



**హుకుంపేట,పెన్ పవర్ మర్చి 04.** అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం పిన్నకొట్ట పంచాయతీ జీనబాడు గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఈనెల 17వ తారీకు నుంచి పదో తరగతి పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థులకు డాక్టర్.వై.ఎస్.ఆర్ టి.ఎస్.ఆర్ చారిటబుల్ చైర్మన్ డాక్టర్.తేడబరికి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్లాంకులను పెన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షలను ఒత్తిడిని వదిలి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాన్ని ముందే నిర్ణయించుకోవాలని ఆ లక్ష్యం మీదగా ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు కొనసాగాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిన్నకొట్ట జినబాడు ఎంపీటీసీ రాంబాబు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలేశ్వరి.ఉపాధ్యాయురాలు సంధ్య.రమేష్,బుజ్జి,వెంకట్. విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం దోపిడీ పై ఎంక్వయిరీ వెయ్యాలి

- మద్యం పాలసీపై పూర్తిస్థాయి విచారణ జరిపిం చాలి
- గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసింది
- దోషులను శిక్షించాలని అసెంబ్లీలో తన వాని వినిపించిన
- అసెంబ్లీలో గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు కురిపించిన వంశీకృష్ణ శ్రీనివాస్
- ఎక్సైజ్ శాఖను పూర్తిగా అవినీతి మయం చేసిం ది.
- జే బ్రాండ్స్ ద్వారా ప్రజల ఆరోగ్యంతోఆడుకుంది
- ఎన్డీఏ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ సమర్థంగా పనిచేస్తుంది
- మద్యం తయారీదారుల నుంచి బిల్లు లేకుండా కొన్ని వందల లారీల మద్యం దుకాణాలకు సప్లై చేశారు
- 18 రూపాయల ఉన్న రవాణా ఖర్చు 36 రూపా యలకు పెంచారు
- దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీని వాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 4 :** గత వైసిపి ప్రభుత్వం హయంలోమద్యం పాలసీ లో జరిగిన అవినీతి అక్రమాలను దక్షిణ నియో జకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అసెంబ్లీ లో వివారిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృ ష్టికి తీసుకుని వెళ్లారు. వైసీపీ ప్రభుత్వం అరాచ కంగా చేసిన విధ్వంసకర పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ చిన్న భిన్నమయ్యాయి అని చెప్పా రు. ముఖ్యంగా ఎక్సైజ్ శాఖను తమ ఆర్థిక దో పిడీకి భ్రష్టు పట్టించారని తెలిపారు. మద్యం షా పుల్లో జే బ్రాండ్లు తప్ప వేరే మద్యం అమ్మకాల కు పెట్టలేదు. ప్రజలు వేరే బ్రాండెడ్ కావాల న్నా బలవంతంగా జే బ్రాండ్లు ఇచ్చారు తప్ప మంచి పద్యాన్ని విక్రయించలేదు. అలాంటి శాఖను కా పాడ్డానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నారా లోకేష్ మద్యం పై కొత్త పాలసీ అమలు చేసినందుకు ధన్యవా దాలు తెలిపారు. అలాగే గత ముఖ్యమంత్రి ఆర్థి క దోపిడీ కోసం ఎక్సైజ్ శాఖను తమకు అను కూలంగా మార్చుకొని ఎంత ఇబ్బంది పెట్టారో అనే కొన్ని విషయాల్ని ప్రస్తుత ఎక్సైజ్ శాఖ మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లారు. మద్యం త యారు చేసే కంపెనీల దగ్గర నుంచి బిల్లులు లేకుండా కొన్ని వందల లారీలు మద్యం దుకా ణాలకి వచ్చింది వాస్తవమా కాదా తేల్చాలన్నా రు. మద్యం రవాణా చేసే కంపెనీలు ట్రాన్స్పోర్ట్ రూ.18 ఉంటే ఒకేసారి రు.36 పెంచారని వివ రించారు. ఈ రవాణా నిర్వాహకుల నుంచి నెల సరి మామూలు తీసుకున్నారనీ దీనిపై విచారణ చేయాలని కోరారు. ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు జరిగిన మద్యం విక్రయాల కలెక్షన్ బ్యాం కు వారు తీసుకుని వెళ్లేవారు, 9 తర్వాత 11: 30 గంటల వరకు జరిగే మద్యం అమ్మకాల నగ దును కొంతమంది కలెక్షన్స్ బాయ్స్ వచ్చి తీసు కుని వెళ్లేవారు, ఈ అమౌంట్ ప్రభుత్వానికి వెళ్లిం దా వారి సొంత జోబుల్లోకి వెళ్లిందా అనే విష యంపై విచారణ చేయాల్సి ఉందని కోరారు. లిక్కర్ షాపులకు మ్యాన్ పవర్ సప్లై ఒకరికి ఇవ్వకుండా రెండు మూడు విభాగాలుగా విభ జించి ఏర్పాటు చేశారు. ఈ మాన్ పవర్ సప్ల యర్స్ దగ్గర నుంచి కూడా నెలసరి మామూలు తీసుకున్నారు అనే వివరాలు వారి దగ్గర స్పష్టం గా ఉన్న వారిని పిలిచి విచారణ చేస్తే నిజ నిజా లు బయటకు వస్తాయని వివరించారు. మద్యం తీసుకొచ్చే అట్టపెట్టెలు కూడా వదలకుండా దోచుకున్నారని అసెంబ్లీలో తెలిపారు. వీటన్నిటి పైన క్షుణ్ణంగా విచారణ జరిపి మూల కారకులైన వారందరపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం మద్యం పాలసీలో పనిచే సిన ట్రాన్స్పోర్ట్ గాని పిలిపించి విచారిస్తే ఈ శాఖలో ఎంత అవినీతి అక్రమాలు జరిగాయో బయటకు వస్తాయన్నారు. వైసిపి మద్యం పాల సీ పై ప్రజల్లో చాలా అనుమానాలు ఉన్నాయి ఓటమి ప్రభుత్వం అది తేల్చాల్సిన అవసరం ఉంది కాబట్టి గత ప్రభుత్వ మద్యం పాలసీ పై పూర్తి విచారణ జరిపించాలని వంశీకృష్ణ శ్రీని వాస్ కోరారు.

## మహిళలకు క్రీడా,వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్ పోటీలు



**అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్.**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 04. :** మార్చి 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశిం చారు. ఈ విషయమై కలెక్టరేట్ సమావేశ మంది రంలో సంబంధిత శాఖల అధికారులతో మంగ ళవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ మార్చి 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురజాడ కళాక్షేత్రం వేదికగా జరుగు నన్నారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖ ల తరఫున చేపట్టాల్సిన ఏర్పాట్లపై మార్గదర్శ నం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు నిబంధనలకు అనుగుణంగా మహిళా దినోత్సవం నాటికి పూర్తి చేయాలని పేర్కొన్నా రు. క్రీడా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ శాఖల మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించాల ని సూచించారు. జిల్లా విద్యాశాఖ వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్ పోటీలు నిర్వహించా లని తెలిపారు. మహిళా సంఘాలు, ఎన్జీవోలకు ప్రాధాన్యత కల్పించి వారిని కార్యక్రమంలో భాగ స్వామ్యం చేయాలని సూచించారు. బ్యాంకర్లు పెండింగ్లో ఉన్న ఎంఎస్ఎంఈ రుణాల మం జూరుపై దృష్టి సారించాలని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ, గ్రామీణా భివృద్ధి, వైద్య ఆరోగ్య, పోలీస్, గ్రామీణ పేదరిక నిర్మూలన, విద్యాశాఖ తదితర శాఖలు కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

ఈ సమీక్ష సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, పోలీస్, గ్రామీణ పేదరిక నిర్మూ లన, విద్యాశాఖ , క్రీడలు తదితర శాఖల అధికా రులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ యోగాసనా చాంపియ న్షిప్ 2025



**విశాఖ దక్షిణం ,పెన్ పవర్, మార్చి 4 :** ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్యాకల్టీ, అనాటమీ అ సిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ రావు ఆల్ ఇం డియా సివిల్ సర్వీసెస్ యోగాసనా చాంపియ న్షిప్ 2025 లో చందిగార్ మార్చి 5 నుండి 8 వరకు జరపబోతున్నారు. ఈ సందర్భంగా, ప్రి న్సిపాల్ డాక్టర్ కెవిఎస్ఎమ్ సంధ్యదేవి,కమ్యూ నిటీ మెడిసిన్ హెచ్ ఓ డి డాక్టర్ ఏ కృష్ణ వేణి, అనాటమీ హెచ్.ఓ.డి డాక్టర్ రవీంద్ర కిషోర్, డా క్టర్ రాధిక అనాటమీ ప్రొఫెసర్ ఈ సంద ర్భంగా ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎ స్ఎమ్ సంధ్య దేవి చాంపియన్షిప్ లో పతకం సాధించా లని డాక్టర్ లక్ష్మణ్ రావుకు కోరుకున్నారు.

## ప్రజల కష్టాలను తన సమస్యలుగా భావిస్తూ

వైసిపి నేతకి వాసుపల్లి ఆపన్న హస్తం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 4 :** దక్షిణ నియోజకవర్గ ప్రజల కష్టాలను తన సమస్యలుగా భావిస్తూ వారికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆపన్న హస్తం అంది స్తున్నారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా అడపా శివకు మెడికల్ ఖర్చులకు రూ.10,000 సాయం అందించారు దక్షణ వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటికి వెళ్లి రోగి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదంలో 29 వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు అడపా శివ

కాలు ఫ్రాక్చర్ అయ్యి ఉపాధి కోల్పోయి ఇబ్బం ది పడుతున్న ఆ కుటుంబానికి భరోసా కల్పిం చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో పేదలకు అండగా నిలిచే పథకాలు నేడు కూట మి ప్రభుత్వంలో ఎండమావులుగా మారాయని వాసుపల్లి ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ విశాఖ జిల్లా అధి కార ప్రతినిధి దొడ్డి రామానంద్, వైఎస్ ఆ ర్సిపి విశాఖ బీసీ సెల్ అధ్యక్షులు సనపల రవీందర్ భరత్, 29వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, 30వ వార్డ్ అధ్యక్షులు దశమంతుల మాణిక్యాల రావు, 33 వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబత్తుల రమేష్, 39వ వార్డ్ అధ్యక్షులు ముజీబ్ ఖాన్, 42వార్డ్ అధ్యక్షులు బేశెట్టి ప్రసాద్, సౌత్ కల్చర్ అధ్యక్షులు సూర్య నాయుడు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోరాడ సురేష్, మాజీ డైరెక్టర్ నీలపు లక్ష్మి, బుల్లెట్ రవి, తమ్మినేని శ్రీను, అరుగుల రాజు,అజయ్,గనకాల రాంరా జు, చింతూకాయల వాసు తదితరులు పాల్గొ న్నారు.

# పీఎం జన్ మన్ పనులు వేగవంతం కావాలి..





ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ..

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మార్చి 4 :** కురుపాం మండలం సరదాపురం గ్రామంలో నిర్మితమవుతున్న పీఎం జన్ మన్ పనులు వేగవంతం కావాలని ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. కురుపాం, గుమ్మలక్ష్మిపురం మండలంలో జరుగు తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పీఎం జన్ మన్ కింద ఇచ్చిన లక్ష్యాల దిశగా అధికారులు కృషి చేయాలని అన్నారు. అదే గ్రామంలో చేపడుతున్న ఆర్.డబ్ల్యూ.ఎస్ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. అనంతరం సరదాపురం, ఎగులవాడ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను, జిపిఎస్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ , గుమ్మలక్ష్మీపురంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. పాఠశాలల్లో అందించే వసతుల్లో లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను పీఓ కోరారు. తదుపరి గ్రామ ప్రజలతో మాట్లాడి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు హెచ్ఎంటీసీ ఎస్కే పాడును సందర్శించిన ఆయన పనుల పురోగతిని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో హౌసింగ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి



**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 04) :**ఈ నెల 14న పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను నియోజకవర్గ జనసైనికులు జయప్రదం చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కృష్ణాపేలస్ లో ఆవిర్భావ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం తర్వాత నిర్వహిస్తోన్న తొలి ఆవిర్భావ సభ కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళుతుందన్నారు. నభూతో నభవిష్యత్ అనే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. 2014లో పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించారన్నారు. పార్టీ స్థాపించినప్పటి నుండి ఎన్నో కష్టనష్టాలు, ఆటుపోటులను తట్టుకొని పార్టీని తన సొంత రెక్కల కష్టంతో ముందుకు నడిపారన్నారు. ఇన్నేళ్ల పార్టీ ప్రస్థానంలో ఏనాడూ కూడా రాజకీయ లబ్ధి కోసం పవన్ కళ్యాణ్ పని చేయలేదన్నారు. మానవత్వం, నిజాయితీతో కూడిన విలువైన ప్రయాణం మాత్రమే చేశారని చెప్పారు. కావున నియోజకవర్గంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు ఈ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శులు అల్లాడ సురేశ్, నమ్మి రమణరాజు, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నర్సీపట్నం ప్రోగ్రాం కమిటీ మెంబర్ కొత్తకోట రామశేఖర్, గొలుగొండ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నర్సీపట్నం ఎస్టీ సెల్ కన్వీనర్ డాక్టర్ కోనా నారాయణరావు, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, వాసం వెంకటేష్, టౌన్ వీర మహిళ మంగ, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 80 లీటర్ల నాటు సారా స్వాధీనం



**కురుపాం ,పెన్ పవర్, మార్చి -04,** 80 లీటర్ల నాటు సారాను చినమేరంగి గ్రామానికి చెందిన నాగో అవినాష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంతో తరలిస్తుండ మంగళవారం మండలంలో పూతిక వలస గ్రామ సమీపంలో కాపు కాసి పట్టుకున్నామని ఎక్సైజ్ సీఐ పి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒడిస్సా రాయగడ జిల్లా కెరడ గ్రామం లో మాధవ అనే వ్యక్తి నుంచి చినమేరంగి గ్రామానికి చెందిన మీసాల ఉపేంద్ర కు సరఫరా చేస్తున్నాడని ఉపేంద్ర పై కూడా పై కేసు నమోదు చేశామని, ఎవరైనా నాటుసార అమ్మిన, తయారుచేసిన, రవాణా చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జె. రాజశేఖర్ , సిబ్బంది పాల్గొన్నారు.

## గెలిచింది ఉపాధ్యాయులు,ఓడింది కూటమి నాయకులు:ఆదివాసీ పార్టీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 4:**ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచింది ఉపాధ్యాయులు, ఓడింది కూటమి నాయకులని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఎద్దేవా చేసారు.రాజకీయాలకు అతీతంగా పెద్దలసభ(శాసన మండలి)ఉండాలి. శాసన మండలి సభ్యులైన ఎమ్మెల్సీ ఎన్నిక గవర్నర్ కోటా,పట్టభద్రుల కోటా,ఉపాధ్యాయుల కోటా,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కోటా,ఎమ్మెల్యేల కోటా ఇలా వివిధ రూపాలలో ఎమ్మెల్సీలు ఉంటారు. సాధారణంగా ఎమ్మెల్యే కోటా,స్థానికసంస్థల ప్రజా ప్రతినిధుల కోటాలలో ఎమ్మెల్సీ ఎన్నిక రాజకీయ పార్టీల ప్రమేయం ఉంటుంది,ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూర్తిగా రాజకీయమే నడిచింది.బహిరంగానే రాజకీయ పార్టీల మద్దతుతో ఎన్నికలు జరిగాయి,కొందరు రాజకీయ నాయకులు,కార్యకర్తలు,చోటా మోటా నాయకులు ఉన్నత పాఠశాలల్లోకి చొరబడి ఉన్నత విద్యావంతులైన మేధావులకు ప్రచారం చేసారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులే పోటి చేస్తారు,వారే ఓట్లు వేసుకుంటారు,ఎవరు గెలిచిన ఉపాధ్యాయుడే గెలుస్తాడు. అలాంటి పోటీల్లో అనవసరంగా కూటమి నాయకులు తలదూర్చి ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్ధి తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం దురదృష్టకరం.ఏది ఏమైనా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుడు గెలిచాడు,కూటమి నాయకులు ఓడిపోయారని ఆయన ఎద్దేవా చేసారు.

## వసువాడ గ్రామంలో ఘనంగా బూసిమాను పండగ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 4 :**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ వసువాడ గ్రామంలో గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే బూసిమాను పండగను ఘనంగా నిర్వహించారు. అడవి రాజుల బాబు పండగ అనంతరం గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా బూసుమాను పండగను నిర్వహిస్తారు. అందులో భాగంగా వసువాడ గ్రామస్తులు బూసిమాను పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పండగ సందర్భంగా గ్రామస్తులంతా ఒకచోట కూడి సహపంక్తి భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో



వైస్ ఎంపీపీ లోత దేవుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఎందుకు పాల్గొన లేదు...?



తేదేపా రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్..

**కురుపాం, పెన్ పవర్, మార్చి - 4,**ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ,ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎందుకు పాల్గొనలేదని %ఇ% వేదికగా తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ ప్రశ్నించారు.మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణీ కూటమి ప్రభుత్వం పై తీవ్రమైన వ్యతిరేకత ఉందంటూ %ఇ% వేదిక గా చేసిన విమర్శలు పై స్పందించారు. ఈసందర్భంగా ఆయన ట్వీట్ చేస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ,రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ప్రజా ప్రయోజనకర పరిపాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల్లో వ్యతిరేకత ఉంటే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏవిధంగా గెలిచారని ప్రశ్నించారు. కూటమి పై వ్యతిరేకత ఉండీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఉంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఎందుకు పాల్గొనలేదని ఎద్దేవా చేశారు. మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణీ తన ఆలోచన మార్చుకోవాలని %శ% వేదిక గా ట్వీట్ చేశారు.

## మానవత్వం చూపిన తహాశీల్దార్ రామారావు



**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 04)** :నర్సీపట్నం తహాశీల్దార్ కార్యాలయంనకు ఓ దివ్యాంగుడు పని నిమిత్తం అనేక ఇబ్బందులు పడుతూ రావడం గమనించిన తహసీల్దార్ రామారావు వెంటనే స్పందించారు. తన ఛాంబర్ నుండి బయటకు వచ్చి దివ్యాంగుడి చెంతకు వెళ్ళి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సమస్యను తెలుసుకున్న తహాశీల్దార్ వెంటనే పరిష్కారంకు ఆర్డిఓ కార్యాలయం సిబ్బందికి ఫోన్ చేశారు. మధ్యాహ్నం సమయానికి పూర్తి చేయాలని అని నేనే స్వయంగా వచ్చి అందుకు సంబంధించిన పత్రాలు తీసుకుంటానని దివ్యాంగుడు ముందే తహసీల్దార్ ఆదేశాలు జారీ చేయడంతో ఆ వికలాంగుడు ఆనందంతో తాసిల్దార్ రామారావు కు కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. పట్టణం లోగల తహసిల్దార్ కార్యాలయం నకు మరమత్తులు జరుగుతుండడంతో తను లోపలకు రావడానికి అనేక ఇబ్బందులు పడి వేరొకరు సహాయంతో మోటర్ సైకిల్ పై కార్యాలయం లోపలికి రావడం గమనించిన తహసిల్దార్ రామారావు పై విధంగా స్పందించడం పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సిహెచ్ డబ్ల్యు వర్కర్స్ చలో విజయవాడ మార్చి 6





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 4:-** ఈనెల 6న సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడకి తరలిరావాలని ఆశ సిహెచ్ డబ్ల్యూ జిల్లా యూనియన్ పిలిపించింది. ఈనేపథ్యంలో జీకే వీధి మండలం. ఆర్ వి నగర్ పిహెచ్సి. పాడేరు మండలం మినుములూరు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. పద్మ. దాసమ్మ. పిలుపునిచ్చారు. పెరిగిన ధరలతో ఇచ్చే జీతాలు చాలక చాలా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారన్నారు. గ్రాడ్యుటి. ప్రసతి సెలవు. 62 సంవత్సరాలు పెంపు తప్ప అమలవుతుందో లేదో వేచి చూడవలసిన అవసరం ఉందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు కనిపించవలసిన అవసరం ఉందని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప తమ బతుకులు మారలేదని ఇంకా అదనపు భారం పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనం 26,000 గ్యారెంటీ ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. 700 మంది సిహెచ్ డబల్యులను ఆశా వర్కర్లుగా మార్చాలని ఆశాలతో పాటు సమాన జీతాలు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ సమస్యల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అడిగినందుకు ఆశ సిహెచ్డబ్ల్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

## గాజువాక వైస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ,దేవన్ రెడ్డికి

వైయస్సార్సీపి పార్టీ పదవులకు కొరకు వినతి పత్రం





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ ,విశాఖపట్నం మార్చి 4. :**జీ.వీ.ఎం.సీ 86 %డ% 87 వార్డు వైఎస్ఆర్సిపి సీని యర్ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా నియోజ కవర్గ 87 వార్డ్ పరిధిలో పలు వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ పదవుల కోసం దరఖాస్తులను ఉత్త రాంధ్ర డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మరియు మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మరియు గాజు వాక వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ తిప్ప ల దేవన్ రెడ్డి కలిసి పార్టీ పదవుల కోసం దరఖా స్తు పత్రాలు ఇవ్వడం జరిగింది వారు మాట్లాడు తూ నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపి బలోపే త్తను కి యువత అన్ని వర్గాల నుంచి పార్టీకి సేవలు అందించే వారిని గుర్తించి వారికి పదవు లు అందజేసే విషయంలో దరఖాస్తు చేసుకోవా లని కోరామని అని గాజువాక వైఎస్ఆర్సిపి నియోజక వర్గ ఇన్చార్జ్ అన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొ న్న వారు వైఎస్ఆర్సిపి సీనియర్ 86 87 వార్డు నాయకులు, ఎన్నిటి రమణ , దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరా జులు, ముద్దపు మురళీమోహన్, మల్ల సూరి బాబు, ఎన్ శ్రీనివాస్,బండారు గణేష్, దాసరి సాయి తదితరులు పాల్గొన్నారు

## పెనుమళ్లలో పారిశుధ్యంపై అవగాహన

**కాజులూరు,పెన్‌పవర్,మార్చి4:**పెనుమళ్ల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎండీ జలాల్ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుధ్యంపై గ్రామస్తులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా అధికారుల ఆదేశాలమేరకు వారంలో మూడు రోజులు వరుసగా పారిశుధ్య పనులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.మంగళ,గరు,శని వారాలలో ప్రతి గ్రామంలో శానిటేషన్ డ్రైవ్ నర్వహించడం జరుగుతుందన్నారు.కాకినాడ జిల్లాకు సంబంధించి 150 గ్రామ పంచాయతీలకు సంబంధించి జాబితా విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటి నుండి తడి,పొడి చెత్తలను పంచాయతీ పారిశుధ్య సిబ్బంది సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందన్నారు.ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌పై గ్రామస్తులందరికీ పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని కార్యదర్శి జలాల్ స్పష్టం చేశారు.దీనికి సంబంధించి సీఎంవో కార్యాలయం నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ రావడం జరుగుతుందన్నారు.దీనికి సంబంధించి మండల విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తీసుకోవాల్సిన చర్యలు వివరించడం జరుగుతుందన్నారు.దీనిలో భాగంగా గ్రామస్తులకు టీడీపీ నాయకులు వనుం వీరబ్రహ్మం ,పంచాయతీ సిబ్బంది గ్రామస్తులకు చెత్తసేకరణకు ప్లాస్టిక్ డబ్బాలు అందజేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా

# కళాశాలల్లో ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేయాలి





**విజయనగరం జిల్లా కలెక్టరు డా. బి.ఆర్.అంబే ద్కర్,**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్న జిల్లా ఎస్పీలి**

**టోల్ ఫ్రీ నంబరు 1972 పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టరు**

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 4.** :మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థా లను 'సంకల్పం' కార్యక్రమంతో యువతకు అవగాహన కల్పిస్తున్నామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారికి సత్వర చికిత్సకు డీ అడిక్షన్ సెంటరును పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని కోరిన జి ల్లా ఎస్పీ,విజయనగరం జిల్లాను గంజాయి ర హితంగా మార్చేందుకు అన్ని శాఖలు సమన్వ యంతో పని చేయాలని జిల్లా కలెక్టరు డా.బి. ఆర్. అంబేద్కర్ మార్చి 4న పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జిల్లా కలెక్టరు డా. బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మార్చి 4న నార్కోటిక్ కో-ఆర్డినేషను కమిటీ ఎన్.సి.ఓ. ఆర్.డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమా వేశానికి జిల్లా కలెక్టరు డా. బిఆర్ అంబేద్కర్, జిల్లా ఎస్పీ నకుల్ జిందల్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు డా. బిఆర్ అంబేద్క ర్ మాట్లాడుతూ - జిల్లాను గంజాయిరహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వలన కలిగే ఆసర్థాలను ప్రజలకు వివరించి, వాటి దుష్ప్రభావాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబరు 1972 పట్ల అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లాలోగల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కళాశాలలు, ఇంజనీరింగు, మెడికల్ కాలేజ్లు, ఐటిఐ, పాలిటె క్నిక్ కళాశాలల్లో విద్యార్థులకు 'సంకల్పం' కార్య క్రమంతో డ్రగ్స్ వినియోగం, వాటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రచారం చేయాల న్నారు. ప్రతీ రోజూ ప్రార్ధన నిర్వహించే సమయంలో ఉపాధ్యాయులు 10 నిమషాల పాటు డ్రగ్స్ గురించి చర్చను నిర్వహించాలన్నారు. అంతే కాకుండా, డ్రగ్సురించిన సమాచారంను అం దించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన డ్రాప్ బాక్సులను విద్యాసంస్థలో ఏర్పాటు చేయాల న్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వ ఆదేశాలతో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లో ఈగల్ బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలను యువతకు,విద్యార్థు లకు వివరించేందుకు ప్రత్యేకంగా కరపత్రాలను ముద్రించి, పంపిణీ చేయాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. డీ-అడిక్షను సెంటరు పూర్తి స్థాయిలో పని చేసేందుకు అవస రమైన ప్రతిపాదనలను రూపొందించి, నివేదిం చాలని, వెంటనే అవసరమైన మౌళిక వసతుల ను, నియామకాలను చేపడతామన్నారు. మం దుల షాపుల్లో విక్రయిస్తున్న డ్రగ్ను నియంత్రిం చేందుకు పోలీసు, డ్రగ్స్ డిపార్టు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టరు డా. బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ జిల్లా లో ఎక్కడా గంజాయి సాగు లేదన్నారు. సరిహ ద్దు జిల్లాలైన ఎఎస్ఆర్, ఒడిస్సా, చత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి గంజాయి రవాణ జరుగుతుం దని, అక్రమ రవాణను కట్టడి చేసేందుకు జిల్లా లో నిరంతరం పని చేసేందుకు ఐదు పోలీసు చెక్ పోస్టులను ఏర్పాటు చేసామన్నారు. వీటి తోపాటు ఆకస్మికంగా డైనమిక్ వాహన తనిఖీ లను 10 ప్రాంతాల్లో ప్రతీ రోజూ నిర్వహిస్తున్నా మన్నారు. గత సం. కంటే గంజాయి అక్రమ రవాణను నియంత్రిస్తూ, 139శాతం అధికంగా ఎన్ఫోర్సుమెంటు కేసులను పెట్టామన్నారు. గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతున్న 32మంది అంతరాష్ట్ర నిందితులను, 19మంది అంతర జిల్లా నిందితులను అరెస్టు చేసామన్నా రు. గంజాయి వ్యాపారంతో ఆస్తులను కూడ బెట్టిన నిందితుడికి చెందిన రూ.1.96 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసామన్నారు. సంకల్పం పేరుతో విద్యార్థులు, యువతను చైతన్యపర్చేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, క్షేత్ర స్థాయి లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యే కంగా సంకల్ప రథంతో వీడియోలను ప్రదర్శించి, మాదక ద్రవాలకు దూరం చేసేందుకు కృషి చేస్తు న్నామన్నారు. ఇప్పటికే జిల్లాలో 1,18,000 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామ న్నారు. 1942చోట్ల జిల్లాలో సంకల్పం కార్యక్ర మాలను నిర్వహించామన్నారు.మాదక ద్రవ్యా లకు అలవాటు పడిన యువతకు స్వస్థత చేకూ ర్చేందుకు డీ-అడిక్షన్ సెంటర్స్ పూర్తి స్థాయిలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలని, ఇతర శాఖలు కూడా సమన్వయంతో పని చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా పోలీ సుశాఖ చేపట్టిన కార్యక్రమాలు, ప్రగతిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పవర్ పాయింట్ ప్రెజెంటే షను ద్వారా వివరించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఆర్డీఓ శ్రీనివాసరావు, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి, ఆర్డీఓలు, వైద్య, ఆర్టీఏ, ఆర్టీసి, మెరైన్, జిఆర్పి, ఫారెస్టు, అగ్రికల్చర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సాధికారత వారోత్సవాలు,ప్రతీ

# మహిళకు సమానహక్కులు

- కళాశాలలు, పాఠశాలల్లో వక్తృత్వ, వ్యాస రచన పోటీలు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,





**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ మార్చి 4 :** రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు మార్చి 1 నుండి 7 వరకు మహిళా సాధికారత వారోత్సవాలను జిల్లాలో నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన పోటీలను మార్చి 4న నిర్వహించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - మహిళా సాధికారత వారోత్స వాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్ర మాలు చేపడుతున్నామన్నారు. కుటుంబంలో ఒక మహిళ సాధికారత సాధిస్తే, ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, తద్వారా సమాజం ముందుకు సాగుతుందన్నారు. ప్రతీ మహిళకు సమాన హక్కులు, అవకాశాలు లభించే విధం గా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించేందుకు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళా సాధికా రత, సమాన హక్కులు, లింగ వివక్షను ఎదుర్కొ నేందుకు చేపట్టాల్సిన అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం నింపేందుకు జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలల్లో వక్తృత్వ, వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా కేంద్రంలో నిర్వహించే మహిళా దినోత్సవ ముగింపు వేడుకల్లో బహుమతులను ప్రధానం చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## పదవ తరగతి ఆశ్రమ విధ్యార్థులకు

# పరీక్షల ప్లాంకులు పంపిణీ.

- వైఎస్ఆర్ - టిఎస్ఆర్ సంస్థ ఛైర్మెన్ సురేష్ కుమార్.



**కొయ్యూరు,పెన్ పవర్ మార్చి 4:** మండలంలోని డౌనూరు ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు డాక్టర్ వైఎస్అర్ - టిఎస్అర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్ టి. సురేష్ కుమార్ ఆధ్వర్యంలో 40మంది పది విద్యార్థులకు ప్లాంకులను పంపిణీ చేశారు. ఈ నెల 17 నుంచి ప్రారంభమై పది పబ్లిక్ పరిక్షల నేపథ్యంలో విద్యార్థులంతా బాగా చదివి అంతా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ వారందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేసారు. సరైన లక్ష్యాలతో ముందుకు సాగితే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వారికి శుభాశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వారా నూకరాజు, వార్డెన్ హరీదేవ్, ఉపాధ్యాయులు గిరిబాబు, రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీరలతో సిల్వర్ మొక్కలకు కంచే



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయితీ కడుగుల గ్రామంలో సిల్వర్ మొక్కల రక్షణ కొరకు రైతు వినూత్నంగా ఆలోచించి రంగురంగుల చీరలతో మొక్కలకు కంచెను ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కడుగుల గ్రామానికి చెందిన సిందేరి రాజబాబు గ్రామంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న చిన్న మెట్ట పైన సిల్వర్ మొక్కలను గత వర్షాకాలం నాటారు. అయితే వేసవికాలం కావడంతో పశువులు మేకలు నాటిన సిల్వర్ మొక్కలను తినేస్తాయేమో అన్న ఆలోచనతో వాటికి రక్షణగా రంగురంగుల చీరలతో కంచెను ఏర్పాటు చేశారు. ఈ మెట్ట రోడ్డుకు ఆనుకొని ఉండటంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు సిల్వర్ మొక్కలకు ఏర్పాటు చేసిన రంగురంగుల చీరలు కంచెలను చూసి నేత్రానందం పొందుతున్నారు. చాలా అందంగా కనిపిస్తున్నాయని ఆ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు మాట్లాడారు.

# పాడేరు జిమాడుగుల రోడ్డులో ప్రయాణం చేయాలంటే ప్రాణాలతో చెలగాటమే.??





- వరుస ప్రమాదాలు జరుగుతున్న కనీసం జాగ్రత్తలు తీసుకోరా..????
- హైవే అథారిటీ అధికారులపై ఆగ్రహం చెందిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**పాడేరు,పెన్ పవర్ మార్చి04.** అల్లూరి జిల్లా పాడేరునుండీ జి.మాడుగుల, లంబసింగి మీదుగా న్.హెచ్ 516 ఈ హైవే రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు పక్కన ఉన్న గ్రామాల్లో దుమ్ము ధూళి పొగతో కూడుకుని రోడ్డు పక్కన గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురై మరణాలు చెందుతున్నారు, అలాగే ఒకవైపు అధిక దుమ్ము లేవడం వల్ల ద్విచక్ర వాహనదారులు రోడ్డు కనిపించక నిత్యం చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయి, శాసన సభ్యులు ఈ విషయంపై ఎన్నోసార్లు అధికారులకు అలాగే కాంట్రాక్టర్లకు తెలియ చేసిన కనీసం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు,రోడ్డు పనులు చేస్తూనే ప్రయాణికులకు రోడ్డు పక్కన ఉన్న గ్రామాలకు రాకపోకలు జరుగుతున్న వాహన దారులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా కనీసం రోడ్లకు నీళ్లు తడిపితే దుమ్ము లెగకుండా ఉండే చర్యలు తీసుకొన్నట్లైతే ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఉంటాయని అలాగే రోడ్డు పనులు వేగంగా చెయ్యాలని అధికారులకు తెలిపారు,

ఈ చర్యలు తీసుకోకపోతే రేపు స్థానిక ప్రజలతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమాలు చేపడతామని స్థానిక శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పత్రిక ప్రకటనలో తెలిపారు.

# మ్యుటేషన్ల ప్రక్రియ వేగవంతం చేయండి



**జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ**

**పాడేరు,పెన్ పవర్ మార్చి 04.** అల్లూరి జిల్లా మ్యుటేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి సబ్ కలెక్టర్లు,రెవెన్యూ అధికారులతో రెవెన్యూ సదస్సులలో స్వీరించిన ఫిర్యాదులు,భూసమస్యలు పరిష్కారం,రైతుల రిజిస్ట్రేషన్, భూసర్వే,మ్యుటేషన్లపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల సర్వేకు సహకరించని సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కు సూచించారు.తాహాశీల్దారులు కార్యాలయాలకు హాజరు కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని,అటువంటి వారిపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తాహాశీల్దారులు రైతు సదస్సులో స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.రైతుల రిజిస్ట్రేషన్ నిర్దిష్టమైన సమయానికి పూర్తి చేయాలని సూచించారు.సమావేశంలో పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్,(వర్చువల్ ) రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ,చింతూరు పి.ఓ అపూర్వ భరత్,డి.ఆర్ఓ.కె. పద్మలత,సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు, (22 మండలాల) తాహాశీల్దారులు,సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన కాకూరు శేఖర్



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ మార్చి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరాపల్లి పంచాయతీ సాగుల ఘాట్ రోడ్డులో సోమవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మండల బిజెపి అధ్యక్షుడు కాకూరు శేఖర్ ఎర్రగడ్డ వెళ్లి పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడ్డ వారు కొంతమంది చింతపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, మరొకరు పాడేరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వారికి వైద్యులు మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యులను కోరారు. అలాగే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మర్రి వెంకటరావు(55) కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. వారికి మనోధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ గ్రామస్తులు, దేవరపల్లి వైస్ సర్పంచ్ గుమ్మడి రాజబాబు, వార్డు సభ్యులు విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ట్రైబల్ గురుకుల పాఠశాలలో

# ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం .

ప్రిన్సిపాల్ మోహన రావు.



**కొయ్యూరు,పెన్ పవర్ మార్చి 4:** కొయ్యూరు ఏపి ట్రైబల్ గురుకులం పాఠశాలలో 2025- 2026 విద్యా సంవత్సరంలో నూతనంగా నియమితులైయ్యేందుకు ఈ కింది తరగతులకు విద్యార్థుల నుండీ దరఖాస్తుల ఆహ్వానం కోరుతున్నట్టు ప్రిన్సిపాల్. టి . వి. ఎం.మోహన్, వైస్ ప్రిన్సిపాల్ కె.శివాజీ లు ఒక ప్రకటన లో తెలిపారు.5 వ తరగతిలో చేరుటకు మరియు 6,7,8,9, తరగతులలో మిగిలిన ఖాళీల భర్తీకి వీలుగా ప్రవేశానికి చేపట్టనున్న పరీక్షలకు ఆన్లైన్ లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ మేరకు ఖాళీలు వారీగా వివరాలు ఈ విధంగా తెలియజేసారు. 5 వ తరగతిలో - 80 సీట్లు.6 వ తరగతిలో -15, మరియు 8 వ తరగతలో - 3, సీట్లు ఉండగా,9 వ తరగతిలో ఖాళీగా ఉన్న -2 సీట్ల ను భర్తీ చేయనున్నట్టు ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు. ఈ నెల 25 వ తేదీ లోగా ఆసక్తి గల విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా గానీ సమర్పించాలని తెలిపారు. ఇతర సమాచారం కోసం గురుకుల పాఠశాల కార్యాలయం నందు తెలుసుకోవాలని ప్రిన్సిపాల్ టివిఎం మోహన్ ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

# ప్రజలకు హాని కలిగిస్తున్న డంపింగ్ యార్డ్ ను తరలించాలి

- లేకుంటే ధర్నాకు దిగుతాం
- వార్డ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం





**గాజువాక పెన్ పవర్, మార్చి 04:**డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలి లేని పక్షాన ధర్నాకి దిగుతాం అని రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం హెచ్చరించారు. గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో ఆటోనగర్ ఈ బ్లాక్ ను వార్డ్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలతో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం సందర్శించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఆటోనగర్ లో ఉన్న స్థలంలో కంపినీల నుండి వ్యర్ధాలు తీసుకువచ్చి వేయడం ద్వారా డంపింగ్ యార్డ్ గా తయారు చేయడం జరిగింది అని . రాత్రులు ఈ చెత్తాచెదారం కాల్చడం ద్వారా సమీపంలో ఉన్న కాలనీవాసులు నరకయాతన పడుతున్నారు. గతంలో తిరుమల నగర్ కి అనుకొని ఉన్న కంపెనీల నుండి వదిలే రసాయనాలు భూమిలో ఇంకి మంచినీరుతో కలవడం వల్ల ప్రజలు చర్మ వ్యాధితో బాధపడడం మనం గమనించడం జరిగింది. అధికారుల తక్షణమే డంపింగ్ యాట్లను తరలించాలని లేనిపక్షనా ఐలా ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని మీడియా ద్వారా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు,వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, జిల్లా నాయకులు డీవీ అప్పారావు, సీనియర్ నాయకులు శిరసపల్లి బాబురావు, పావడ రమణమూర్తి, ప్రగడ దానయ్య, విశవేశ్వరరావు , బోండా శ్రీను ,భాగ్యలక్ష్మి, కిరణ్, కళ్యాణ్ చక్రవర్తి, తిరుమలనగర్ అస్సోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసి తెగల జీవన స్థితిగతులపై ఆంత్రోపాలజీ విద్యార్థుల పరిశోధన

- అధ్యాపకులు డాక్టర్ డి. రమేష్ ఆధ్వర్యంలో సందర్శన
- ఆదివాసుల పూర్వ వైద్యాన్ని వివరించిన నాటు వైద్యుడు యం.బాలరాజు
- రింతాడ పంచాయతీ ఉప సర్పంచ్ ఎం.సోమేశ్ కుమార్





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి4:**ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన ఆంత్రోపాలజీ విభాగానికి చెందిన విద్యార్థులు అల్లూరి సీతరామరాజు జిల్లాకు చెందిన గూడెం కొత్తవీధి మండలం,రింతాడ పరిసర గ్రామాలైన ముల్లుమెట్ట, బొడ్డమానువీధి,నూతిబంద గ్రామాలలో సందర్శించారు. ఆదివాసి పూర్వ ఆచారాలు సంప్రాదాయాలు,ఆదివాసి పండగలు,పూర్వపు వైద్యం (నాటు వైద్యం) అవకాశాలు, సహజ వనరుల నిర్వహణ వాటి ఉపయోగాలు,వ్యాపార వాణిజ్య మరియు ఇతర అంశాలపై నేటి తరానికి అందించడానికి,మానవ పురోగతి చెందడానికి అనువైన మార్గాలు,మెలుకువలను ఆదివాసి ప్రజల నుండి ఆంత్రో పాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ డి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు వివరాలు సేకరించారు. డాక్టర్ శేషగిరిరావు, గెస్ట్ ఫ్యాకల్టీ జానకి,ఆంత్రోపాలజీ మొదటి,రెండవ సంవత్సర విద్యార్థులతో పాటు రింతాడ పంచాయతీకి చెందిన ఉప సర్పంచ్ ఎం.సోమేశ్ కుమార్ పాల్గొన్నారు. ఆదివాసుల పూర్వపు వైద్యం (నాటు వైద్యం) గురించి ఏయూ ఆంత్రిపాలజీ విద్యార్థులకు మండిబి బాలరాజు వివరించారు.

# గిరిజన మహిళా ఆర్థిక అభివృద్దే ధ్యేయం






**నవజీవన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు సహదేవయ్య**

**గంగవరం,పెన్ పవర్,మార్చ్4:**గిరిజన మహిళాసాధికారిత మరియు ఆర్థిక స్వావలంబన ధ్యేయంగా కృషి చేస్తున్నామని నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రేసెడెంట్ కె. సహదేవయ్య అన్నారు . అల్లూరి సీతారామరాజు జిల్లా లోరంపచోడవరం డివిజన్ లోని రంపచోడవరం , మారేడుమిల్లి , గంగవరం , అడ్డతీగల , వై . రామవరం మండలాల్లో హైపర్ ఇంటర్ నేషనల్ సహకారం తో నవజేవన్ ఆర్గనైజేషన్ మహిళలను అభివృద్ధి చేయటం ముఖ్యవుద్దేశ్యం అని అన్నారు . ఈ ప్రాంతాలలో నాటు కోళ్ళ పెంపకం లో మహిళ రైతులను ఎంపిక చేసి నాటుకోళ్ళను ఇవ్వటం జరిగిందన్నారు . దీని ద్వారా మహిళలు ఇంటివద్దనే సంపాదన మార్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు . ఇంకా అధిక ఆదాయం పొందాలనే ఉద్దేశ్యం తో నాటుకోళ్ళ పచ్చడి తయారీ శిక్షణను ఇచ్చి , వాటికి మార్కెట్ లో అమ్ముకునే విధంగా చైతన్యం పరచటం జరిగిందన్నారు . అలాగే గ్రామాలలో వున్న ఉత్సాహం వున్న మహిళలను కేవ్స్ గా ఎంపిక చేసి నాటుకోళ్ళకు వెక్సిన్ వెయ్యటం కోసం వారికి అనేకమార్లు శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు . దీని ద్వారా గ్రామాలలో కోళ్ళకు వెక్సిన్ వెయ్యటం వలన వారికి ఆదాయ వనరుగా పనిచేస్తుందన్నారు . వీరికి ఆర్ధికంగ అభివృద్ధి చెందాలనే వుద్దేశ్యంతో కేవ్స్ ఎంటర్ ప్రైజర్ షిప్ లో భాగంగా ఒకొక్క కేవ్ కి 5000/-రూ ఆర్గనైజేషన్ ద్వారా ఇవ్వటం జరిగింది . సూక్ష్మ, చిన్న, మరియు మధ్య తరహా సంస్థలు ఏర్పాటు చేసుకోవటం కోసం కిరాణా షాప్ లకు , జెరాక్స్ , వెల్డింగ్ ఎలక్ట్రికల్ షాప్ ల కొరకు లోన్ లను ఇవ్వటం జరిగిందన్నారు. అదే విదంగా గిరిజన మహిళలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషి చేయటం జరుగుతుందన్నారు. మహిళలకు పౌష్టికాహారం దృష్టి లో పెట్టుకుని వారి పెరటి ప్రాంతంలో వివిధ రకాల ఆకుకూరలు, కాయకూరలు పెంచుకొనే విధంగా వారికి కిచెన్ గార్డెన్ విత్తనాల కిట్ లను ఇవ్వటం వంటి కార్యక్రమాలు ఈ గిరిజన ప్రాంతంలో చేస్తున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# రైతు విశిష్ట సంఖ్య నమోదు పై తహసీల్దార్ సమీక్ష



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఫార్మర్ రిజిస్టర్ నెంబర్( రైతు విశిష్ట సంఖ్య ) నమోదు గురించి తహసిల్దార్ రామకృష్ణ మండలంలో గల వీఆర్వోలు, సర్వేయర్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్, మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. మండలంలో గల 135 రెవెన్యూ గ్రామాలలో తప్పనిసరిగా రైతులకు ఒక గుర్తింపు సంఖ్యను నమోదు చేయాలని సూచించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా సమస్య పరిష్కారాన్ని కృషి చేయాలని సూచించారు. జీవో ఎంఎస్ నెంబర్ 23 ప్రకారం గతంలో ఇచ్చిన ఇంటి స్థలాలపై వాస్తవిక పై దర్యాప్తు చేపట్టాలని సూచించారు. మరియు రి సర్వే పై చర్చించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ దుమంతి సత్యనారాయణ, ఆర్ ఐ మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆశ డే మీటింగ్.





**గుమ్మలక్ష్మీపురం మార్చి 4 పెన్ పవర్.** మండలంలో గల దుడ్డుఖల్లు,రేగిడి, తాడికొండ అన్ని ప్రాథమిక కేంద్రాల్లో జిల్లా మెజిస్ట్రేట్ వారి ప్రత్యేక సూచనలు మేరకు, మంగళవారం నాడు ఆశాడే మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ మీటింగ్ ప్రతినెల మొదటి మంగళవారం రోజున సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా మంగళవారం నాడు జరిగే ఆశ మీటింగ్ కు పార్వతీపురం మండలం జిల్లా, డి. ఎం. ఓ కార్యాలయం నుండి మలేరియా కన్సల్టెంట్ :- రామచంద్రారావు, రేగిడి దుడ్డు ఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సందర్శించటం జరిగింది. ఈ కార్యక్రమానికి మొదటిగా ఆశా వర్కర్లు, సి.హె.డబ్ల్యు లు, ఏ.ఎన్.ఎం లతో కలసి యోగ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింద.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా జ్వరాలు విజృంభిస్తున్న కారణంగా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా ప్రతి ఒక్క రోగికి రక్త పోతలు తీసి పరీక్షలు చేయాలని అన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని,అలాగే పోషకాహారం మరియు వ్యాధి నివారణ పై దృష్టి పెట్టాలని ఆయన సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది:- వైద్య అధికారులతో పాటు హెల్త్ సూపర్వైజర్లు, ఎం. పి. హెచ్.ఈ.ఓ లు, ఎం.ఎల్.హెచ్.పి లు, హెచ్.వి లు హెల్త్ అసిస్టెంట్లు,ఆశ వర్కర్లు,సి.హెచ్. డబ్ల్యు లు తదితరులు పాల్గొన్నారు.

# 22 నుండి 27 వరకు బాలారం బంగారు తల్లి ఉత్సవాలు...

- అల్లూరి జిల్లా ప్రీమియర్ లీగ్ పేరుతో మెగా క్రికెట్ టోర్నమెంట్
- మండలంలోని మొదటిసారిగా ఎడ్ల బండ్లు పోటీలు
- ఉత్సవ కమిటీ, అప్పన ఆనంద్ కుమార్, గాదిరాజు లక్ష్మీ రాజ్, బంటు నాగేశ్వరరావు



**కొయ్యూరు, పెన్ పవర్ మార్చి 4:**ప్రతి ఏటా అత్యంత వైభవంగా, ఆహ్లాదకరంగా నిర్వహించే బాలారం బంగారు తల్లి జాతర మహోత్సవాలను ఈ నెల 22 నుండి 27 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు. అప్పన ఆనంద్ కుమార్. గాదిరాజు లక్ష్మీ రాజ్, బంటు నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలారం మాజీ సర్పంచ్ దివంగత శ్రీరాములు జ్ఞాపకార్థం ఈ నెల 9నుండి అల్లూరి సీతారామరాజు ప్రీమియర్ లీగ్ పేరుతో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రధమ బహుమతి 20,000 ద్వితీయ బహుమతి 10000 ఇవ్వనున్నట్లు తెలిపారు అదేవిధంగా ఈనెల 23న కొయ్యూరు మండలంలోని మొదటిసారిగా ఎడ్ల బండ్లు పోటీలు, 25న ట్రాక్టర్ రివర్స్ పోటీలను 26 ,27, తేదీల్లో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ముఖ్యంగా క్రికెట్ టోర్నమెంట్లు పాల్గొనే క్రీడాకారులు 9390 21 9346, 9441 243122ఈ నంబర్లను సంప్రదించాలని వారు అన్నారు

# సర్వేలు వేగవంతం చేయండి





**జాయింట్ కలెక్టర్ డా.అభిషేక్**

**పాడేరు,పెన్ పవర్ మార్చి 04:** జిల్లా లో జరుగుతున్న అన్ని రకాల సర్వేలు నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె అభిషేక్ గౌడ ఆదేశించారు. మంగళవారం వీ.సి సమావేశ మందిరంలో ఐ.టి.డి.ఎ.(పిఒ లు,22) మండలాల ఎంపి.డి.ఒలతో వీక్లీ డెవలప్మెంట్ పై వర్చ్యువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏంఎస్ఎంఇ,మిస్సింగ్ సిటిజన్స్,ఆదార్ నమోదు లేని పిల్లలు,జనన మరణాల ఆలస్య నమోదు,స్కూల్ టాయిలెట్స్ తనిఖీ,వర్క్ ఫ్రమ్ హెూం పి 4 ,తదితర సర్వేలు వేగంగా పూర్తి చేయాలని ఎంపి.డి.ఒలను ఆదేశించారు. జిల్లాలో ఏంఎస్ఎంఇ సర్వేలో 70% శాతం సర్వే పూర్తి అయిందని ఇంకా 30 శాతం త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు.వర్క్ ఫ్రమ్ హెూం సర్వేలో భాగంగా సర్వేచేసే విధానాన్ని వివరించారు. వారంలోగ సర్వే పూర్తిచేయాలని హెచ్చరించారు.వర్క్ ఫ్రమ్ హెూంసర్వే వల్ల మన నిరుద్యోగ గిరిజన యువతకు ఉపయోగ%శీ% ఉన్నందున సర్వే జాగర్తగా చేయాలిని తెలిపారు.జిల్లాలో ఆదార్ నమోదు లేని పిల్లలు (68వేలు ఉండగా 35 శాతం) పూర్తియినందున సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు.లేట్ బర్త్ మరియు డెత్ నమోదల సర్వేలో వెనకబడి ఉన్నామని తెలిపారు.పంచాయతి సెక్రెటరి,డిజిటల్ అసిస్టెంట్, క్షేత్ర స్థాయి సిబ్బందికి వీక్లీ టార్గెట్స్ పెట్టి వేగవంతం చేయాలని సూచించారు. అందరు ఎంపి.డి.ఒలు వారం లో కనీసం నాలుగు సచివాలయాలు సందర్శించాలని ఆదేశించారు. స్కూల్ టాయిలెట్స్ తనిఖీలో భాగంగా ప్రతి వారంలో రెండు సార్లు వెల్ఫేర్ అసిస్టెంట్లు తనిఖీ చేసి ఫొటోస్ యాప్ లో అప్లోడ్ చేయాలనీ తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు తనిఖీలు చేయలేని యడల షోకాజ్ నోటీసు జారి చేస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక%శీ%గా చేపట్టిన (పి.4 సర్వే)ను మన జిల్లా లో మార్చి ఎనిమిది నుండి పద్దెనిమిది వరకు జరుగుతుందని తెలిపారు.ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి మార్చి 27 లోగా తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు.సర్వే లో ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రక్రమంగా చేయాలనీ సూచించారు.పురోగతి తక్కువగా వున్న మండల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ కర్యక్రమంలోఐ.టి.డి.ఎ పి.ఒలు 22 మండలాల ఎంపి.డి.ఒలు, గ్రామ సచివాలయ నోడల్ అధికారి పి.ఎస్ కుమార్ సి.పి ఒ.ఎస్.ఎస్ ఆర్ కె పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 4 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

- సజావుగా,ప్రశాంతంగా జరిగేలా చర్యలు
- 134 కేంద్రాల్లో పరీక్షలు రాయనున్న 29,997 మంది విద్యార్థులు
- ప్రకటన విడుదల చేసిన డీ.ఈ.వో ఎన్. ప్రేమ్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 04 :**మార్చి 17 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగున్నాయని, వాటి నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని, సజావు గా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నా మని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కు మార్ తెలిపారు. జిల్లాలోని అర్బన్ ప్రాంతంలో 98, గ్రామీణ ప్రాంతంలో 56 వెరసి మొత్తం 134 కేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనలో వివరాలను వెల్లడించారు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ ఒకటి వరకు 134 కేంద్రాల్లో జరిగే పరీక్షలకు రె గ్యులర్ విద్యార్థులు 28,523, ఓపెన్ విద్యార్థు లు 1,404 కలిపి మొత్తం 29,997 మంది హాజ రవుతున్నారని పేర్కొన్నారు. వారిలో బాలలు 15,094 మంది కాగా, బాలికలు 13,429 మంది ఉన్నారని వివరించారు. రెగ్యులర్ విద్యార్థులకు రోజూ ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు, ఓపెన్ విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు పరీక్షలు జరుగు తాయని తెలిపారు. కాంపోజిట్, ఒకేషనల్ కో ర్సులకు 9.30 నుంచి 11.30 గంటల వరకు సమయం ఉంటుందని చెప్పారు. విద్యార్థుల సౌకర్యార్థం రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహి స్తున్నట్లు స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికా రులు పూర్తి సమన్వయం వహించి పరీక్షలను విజయవంతంగా నిర్వహించటంలో పూర్తి సహ కారం అందించాలని ఈ సందర్భంగా డీఈవో విజ్ఞప్తి చేశారు.

## ఆశ కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించాలి

- మార్చి 6న విజయవాడలో జరుగు రాష్ట్ర ధర్నా కార్యక్రమంలో ఆశ వర్కర్స్ పాల్గొని జయప్రదం చేయాలి.
- సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 04:**ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు ఆశ వర్కర్లుగా మార్పు చేయాలని, ఒప్పంద జీఓ రాష్ట్ర ప్రభుత్వం తక్షణ విడుదల చేయాలని ఈనెల 6న చలో విజయవాడ కార్యక్రమాన్ని మండలంలో గల ఆశ వర్కర్లందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని మండల సిఐటియు కార్యదర్శి కొర్ర శంకర్రావు అన్నారు. మంగళవారం జోలపుట్టు పంచాయతీ పరిధిలోగల లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణములో ఏపీ సిఐటియు ఆశ యూనియన్ నాయకుల పిలుపు మేరకు ఆశ కార్యకర్తలతో ఆందోళన కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించి వేస్తుందని, ఎన్నో పోరాట ఫలితంగా సాధించుకున్న చట్టాలను లేబర్ కోడ్స్ గా మార్చి యజమానులకు బానిసలుగా చేస్తుందన్నారు. ఆశ కార్యకర్తలకు తక్షణమే కనీస వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా మార్పు చేయాలని అలాగే ఏఎన్ఎం శిక్షణ పొందిన ప్రతి ఒక్కరిని పర్మినెంట్ పోస్ట్ లో భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. దశల వారిగా ఆశ కార్యకర్తలను ఏఎన్ఎం లుగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేయాలన్నారు. ఆరోగ్యారంగానికి బడ్జెట్లో నిధులు పెంచి ఆరోగ్య భద్రత చట్టం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఆ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు కే శాంతమ్మ, బి పుల్మ, తుల్లమ్మ, కె జాన్ మొత్తి, సుమిత్ర చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావం పట్టుదల శ్రేష్ఠత పట్ల మక్కువకు నిదర్శనం.





- రాష్ట్ర స్థాయిలో ఆర్థోపెడిక్స్‌లో అత్యధిక స్కోరు
- రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంకు డాక్టర్ జి శ్రీవత్సకు
- కే.జి.హెచ్. సూపరిండెండెంట్ డాక్టర్ పి.శివానం ద మార్గదర్శకం

**విశాఖ దక్షిణం,పెన్ పవర్, మార్చి 4 :**పోస్ట్ గ్రాడ్యుయేట్ ఫైనల్ పరీక్షలో 800 మార్కు లకు 607 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఆర్థోపె డిక్స్‌లో అత్యధిక స్కోరు మరియు రాష్ట్ర స్థా యిలో 1వ ర్యాంకు సాధించినందుకు డాక్టర్ జి శ్రీవత్సకు హృదయపూర్వక అభినందనలు. థియరీ మరియు ప్రాక్టికల్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించారు. అతను డాక్టర్ పి శివా నంద ఎమ్మెస్ ఆర్తో ప్రొఫెసర్ %ఒ% హెచ్ ఓ డి ఆర్థోపెడిక్స్ విభాగం మార్గదర్శకత్వంలో 1వ యూనిట్‌లో శిక్షణ పొందారు. ఈ అత్యుత్తమ విజయం ఆర్థోపెడిక్స్ రంగంలో అతని అంకిత భావం, పట్టుదల మరియు శ్రేష్ఠత పట్ల మక్కు వకు నిదర్శనం. ఆయన ఆంధ్ర వైద్య కళాశాల, కింగ్ జార్జ్ హాస్పిటల్, ఎక్కువగా ఆర్థోపెడిక్స్ విభాగం, కుటుంబం మరియు సమాజాన్ని గర్వ పడేలా చేశారు. ఆయన సాధించిన విజయం నిస్సందేహంగా ఈ రంగంలో రాణించడానికి ఇతరులను ప్రేరేపిస్తుంది మరియు ప్రేరేపిస్తుంది. ఈ విజయం ఆయన కెరీర్‌లో మరింత గొప్ప విజయం మరియు విజయాలకు ఒక మెట్టుగా ఉండుగాక. ప్రొఫెసర్ డాక్టర్ పి శివానంద, ప్రొఫెసర్ డాక్టర్ ఎల్ లోకనాథ్, ప్రొఫెసర్ డాక్టర్ ఎం సిహెచ్ నాయుడు మరియు అన్ని అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరియు ఆర్థోపె డిక్స్ విభాగం నుండి హృదయపూర్వక శుభా కాంక్షలు మరియు అభినందనలు.

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాలతో..





**మహిళ సాధికారత వారోత్సవాల్లో భాగంగా..వక్తృత్వ పోటీలు**

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 4 :** మహిళ సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో వక్తృత్వ పోటీలు జిల్లా పోలీసులు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ సూచనలతో, జిల్లా పోలీసు శాఖ మార్చి 1వ తేదీ నుండి "మహిళా సాధికారత వారోత్సవాలు" నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి అవగాహన కల్పించడం, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలియజేయడం, అలాగే మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో, ఈరోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని, తమ అభిప్రాయాలను ప్రదర్శించారు. ఈ పోటీల్లో విజేతలను మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నారు. ఈ



సందర్భంగా, పోలీసు అధికారులు మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాల వినియోగ పద్ధతి, సైబర్ నేరాల ముప్పు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నేరాలు ఎదురైనప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో పోలీస్ సహాయం ఎలా పొందాలో వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు క్రింది హెల్ప్‌లైన్ నెంబర్లను చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మహిళా హెల్ప్ లైన్ 181, పోలీస్ హెల్ప్ లైన్ 100/112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 సంప్రదించాలని సూచించారు.

## బాల్య వివాహాలుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.....

వైద్య అధికారిని డాక్టర్.ప్రసన్న....





**నాతవరం పెన్ పవర్ (మార్చి 04):** బాల్య వివాహాలకు పాల్పడితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్.ప్రసన్న అన్నారు.సోమవారం మండల కేంద్రమైన నాతవరంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థానిక సమావేశ మందిరంలో ఆశా వర్కర్లకు,సచివాలయ ఏఎన్ఎం లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన తరువాత వివాహాలు చేయాలని 17 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేయడం వల్ల పుట్టే బిడ్డకు, తల్లికి రోగాల బారిన పడతారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో కె, వెంకటరమణ,సచివాలయ ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలు,కార్మిక శాఖ అధికారి రామచంద్రరావు,సి.లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ విదానాలను అమలు చేద్దాం

- విభిన్న విభాగాలు, అంశాలపై విస్తృత
- అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక శిక్షణ
- ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తాం
- వర్సిటీ ప్రతిష్టను పరిరక్షించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంది.

**ఎ. యు. పెన్ పవర్, మార్చి 4 :**ఆంధ్ర విశ్వవిద్యాలయం బోధ నేతర సిబ్బందికి విభిన్న విభాగాలు, అంశాలపై విస్తృత అవగా హన కల్పించే విధంగా ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహిస్తానని వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. మంగళవారం ఉదయం అకడమిక్ సెనేట్ మందిరంలో వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డిప్యూటీ రిజిస్ట్రార్, అసి స్టెంట్ రిజిస్ట్రార్ లు, సూపరిండెంట్ లు తదితర విభాగ అధిపతులతో ఆయన సమావేశం అయ్యారు.పరిపాలన విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది, వారి విధులను అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా ఆచార్య రాజశేఖర్ మాట్లా డుతూ వర్సిటీ ప్రతిష్టను పరిరక్షిస్తూ, మరింత పెంపొందించే దిశగా ప్రతి ఉద్యోగి పని చేయా లని సూచించారు. అత్యుత్తమమైన విదానా లను విశ్వవిద్యాలయంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. వీటిని ఇతరులు అనుస రించే విధంగా ఇక్కడ ఉద్యోగుల పనితీరు ఉం డాలని సూచించారు. త్వరలో శతాబ్ది ఉత్సవా లు జరగనున్న నేపథ్యంలో మరింత వేగంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్ర తి ఉద్యోగి, తమ వంతు సహకారం కృషి అంది స్తేనే ఈ ఉత్సవాలు విజయవంతం అవుతాయ ని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి దీనిలో భాగం కావాలని చెప్పారు. త్వరలో విభాగాల వారీగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం, సమీక్ష







నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏయు రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వివాహాలకు దరఖాస్తులు ఆహ్వానం





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 4:** దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సారాధ్యంలో త్రీ దండి చిన్న జీయర్ స్వామీజీ ఆశీస్సులతో ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో నిరుపేద యువతి యువకులకు సామూహిక వివాహాలు నిర్వహించటం జరుగుతుందని అందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ధార్మిక సేవ ప్రతినిధులు ప్రసాద్, ఆదివాసి అర్చక సేవా సంఘం అధ్యక్షులు కొర్ర బలరాం, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సమన్వయకర్త కంకిపాటి గిరిబాబు తెలిపారు. వివాహ బంధంతో ఒకటి కావాలనుకునే నిరుపేద యువతి యువకులకు కళ్యాణ యోగం కల్పిస్తూ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో ఏజెన్సీ ప్రాంతంలో ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివాహం చేసుకునే వధువు వరులకు నూతన వస్త్రాలు మధు పర్కాలు, తలంబ్రాలు, కాలి మెట్టెలు,పూలదండలు, కర్పూర దండలు ఉచితంగా అందించటం జరుగుతుందని తెలిపారు. వివాహానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పురుషులు 21 సంవత్సరాలు, స్త్రీలు 18 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని అన్నారు. ఇరు కుటుంబాల అంగీకారంతో వివాహం చేసుకోనే వారై ఉండాలని, అందుకు వీలుగా తల్లిదండ్రులు అత్తమామల అంగీకారంతో రేషన్ కార్డ్, మూడు పాస్ ఫోటోలు, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సుమారు 200 జంటలకు వివాహం చేయాలనే సంకల్పంతో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఇక్కడ ఇచ్చిన ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు కోరారు.9441435750,6303477680,8985224251 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## మహిళల హక్కులు సమానత్వం, సాధికారతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ









ఐసిడిఎస్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో మహిళలు, అమ్మాయిల హక్కులు, సమానత్వం, సాధికారత పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. పూజారి పాకలు అంగన్వాడీ కేంద్రం వద్ద గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహారం, చిరుధాన్యాలపై అవగాహన కల్పించడంతోపాటు యోగా యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. పలు యోగ ఆసనాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మహేష్, డాక్టర్ అచ్యుత్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు డి.మోహిని, డి వలసమ్మ, డి కృష్ణకుమారి, కె రామలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవిత పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,మార్చి 4 :** ఏజెన్సీ ఏడు మండలాల్లోని భవిత పాఠశాలలు అభివృద్ధి చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో మండల కేంద్రాలలో ఉన్నటువంటి భవిత పాఠశాలలు అభివృద్ధి చేయుటకు ఏజెన్సీ డీఈవోతో, ఐసిడిఎస్ సిడిపిఓ తో,అన్ని మండలాలకు సంబంధించిన భవిత పాఠశాలల ఉపాధ్యాయులతో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని అన్ని మండలాల పరిధిలో గల అంగన్వాడి కేంద్రాలలో, వివిధ పాఠశాలలలో మానసిక వికలాంగులను గుర్తించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అందత్వం, తక్కువ దృష్టి, వినికిడి లోపం, భాషణం లోపం, మస్తిష్క మెదడు పక్షవాతం, నిర్దిష్ట అభ్యాసన వైకల్యం, మానసిక వైకల్యం బుద్ధి మంధ్యత, చలన వైకల్యం/శారీరక వైకల్యం, మరుగుజ్జుతనం, కుష్టు వ్యాధి నయాగ్రస్తులు, బహుళ వైకల్యం, ఆటిజం, దీర్ఘకాలిక నరాల సమస్య, కండరాలు క్షీణిత, బహుళనాడి వ్యవస్థలో బలహీనత, మానసిక రుగ్మత, యాసిడ్ దాడి బాధితులు, దళ సేమియా, రక్తం గడ్డ కట్టని స్థితి, కొడవలి కరణ రక్తహీనత, మెదడు నుండి నరాల బలహీనత మొత్తం 21 వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ప్రతి గ్రామంలో సర్వే చేసి నివేదికల సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు . ఈ సర్వేలో అంగన్వాడీ కార్యకర్తల భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఒక్కొక్క భవిత పాఠశాలల్లో ఏఏ పరికరాలు ఉన్నవి అదేవిధంగా మౌలిక సదుపాయాలు ఉన్నది లేనిది ఆయన ఆరా తీశారు. ఒక్కొక్క భవిత పాఠశాలలో ఎంతమంది ఉన్నది అదేవిధంగా మండల స్థాయిలో ప్రస్తుతం ఎంతమంది మానసిక పిల్లలు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోనీ వికలాంగ బాల బాలికలకు వికలాంగ మెడికల్ సర్టిఫికెట్లు, పింఛన్లు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికి ఏ స్థితిలో ఉన్నది సర్వే చేయాలని ఆయన అన్నారు. ఈ సర్వేకు ఏజెన్సీ డీఈఓ ఎప్పటికప్పుడు పరివేక్షించాలని ఆదేశించారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ ఒక్కొక్క మానసిక బాల బాలికలకు ఐడి క్రియేట్ చేయాలని ఆమె అన్నారు. మూగ పిల్లలకు సాధ్యమైనంతవరకు మాటలు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ప్రతిరోజు భవిత పాఠశాలలు ఎన్ని గంటల నుండి ఎన్ని గంటల వరకు పనిచేయుచున్నవి ఆమె ఆరా తీశారు. భవిత పాఠశాలలలో ఏ వయసు బాలబాలికలను జాయిన్ చేసుకుంటున్నది ఆమె ఆరా తీశారు. ఏజెన్సీలో వికలాంగ బాలబాలికలు ఉన్న గ్రామాలలో మంచి సేవలు అందించాలని ఆమె అన్నారు. ప్రతి గ్రామంలో పోలియో వ్యాధి రాకుండా పోలియో వ్యాధిపై అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. కొంతమంది వికలాంగులకు పెయింటింగ్ పై, మెకానిజంపై శిక్షణపై అవగాహన కల్పించాలని అన్నారు. వికలాంగ బాలబాలికలకు చదువుపై దృష్టి మళ్లించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, సిడిపిఓ సంధ్యారాణి, యస్ఏ. అర్చన రమణి అన్ని మండలాలకు సంబంధించిన భవిత పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలలో తేజశ్రీ



**కాజులూరు,పెన్‌పవర్,మార్చి4:** జిల్లా సైన్స్ దినోత్సవంను పురస్కరించుకుని సైన్స్ వారోత్సవాలలో భాగంగా మంగళవారం కాజులూరు జెడ్పీ హైస్కూల్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినీల్,జిల్లా విద్యా శాఖాధికారి పి. రమేష్ హాజరయ్యారు. క్విజ్ పోటీ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరు 9వ తరగతికి చెందిన గీసాల తేజ శ్రీ రమ్య విజేతగా నిలిచిందని హెచ్ ఎం.పంపన కృష్ణమూర్తి విలేఖరులకు తెలియజేశారు. విజేత రమ్యని,విద్యార్థినిని ప్రోత్స హించిన చింతా నారాయణ మూర్తి ని,సైన్స్ ఉపాధ్యాయులను,హెచ్ఎం పంపన కృష్ణమూర్తి,పాఠశాల కమిటీ చైర్మన్ పెంటపాటి పద్మరాజు,తదితరలు అభినందించారు.ఫస్ట్ అసిస్టెంట్ శామ్యూల్ బెన్ హర్,కె వి వి సత్య నారాయణ,కె, హరినాద్,సునీలాదేవి తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అన్నవరంలో వరుపుల రాజా వర్ధంతి వేడుకలు



**అన్నవరం, పెన్ పవర్, మార్చి4 :** టిడిపి నేత దివంగత వరుపుల రాజా వర్ధంతి వేడుకలు అన్నవరంలో ఆ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వరుపుల రాజా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎనలేని నేతగా ఎదిగిన ఏకైక నాయకుడు రాజా అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీర్ల సూరిబాబు, రాజాల చిట్టిబాబు అన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రజలకు విశేషమైన సేవలు అందించడంతోపాటు వైద్య సేవలను కూడా నిరంతరం ప్రజలకు అందేలా చేసిన నాయకుడిగా రాజా పేరు ప్రతిష్టలు సంపాదించారని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో బొమ్మిడి సత్తిబాబు, బండారు ముత్యాలరావు, పలివెల సతీష్ ,గంపల రాజేష్ , మడ్డు వీరబాబు, బండారు రాంబాబు, రాయవరపు శ్రీను, కడుపు కుట్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

## శింగుడెం లో ట్యాంకులు అధ్వానం.. జలాలు కలుషితం







**-శుభ్రత నీరు గారుతోంది**

**ఏలూరు పెన్ పవర్ మార్చి 4 :** చింతలపూడి నియోజకవర్గ లింగపాలెం మండలం సింగ గూడెం గ్రామంలో తాగునీటి ట్యాంకులు గత కొన్ని నెలలుగా శుభ్రం చేసిన దాఖలాలు లేవని స్థానికులు చెబుతున్నారు. ట్యాంకులను శుభ్రం చేసిన తేదీల వివరాలు రాయాల్సిన బోర్డు ఖాళీగా కనిపిస్తోంది. మండలంలోని గ్రామపంచాయతీలకు రక్షిత నీటి పథకాలు ద్వారా క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా అవుతుంది. కానీ నిబంధనల ప్రకారం గ్రామీణ నీటి సరఫరా పథకాల ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలి. శుభ్రం చేసిన తేదీ, తదుపరిశుభ్రం చేయాల్సిన తేదీ వివరాలను నమోదు చేయాల్సి ఉంది. ఎక్కడ శుభ్రం చేసిన ఆనవాళ్లు లేవు. ట్యాంకుల వద్ద బోర్డులు అలంకారప్రాయంగానే ఉన్నాయి. ఏ విధమైన వివరాలు నమోదు చేయడం లేదు.

**పైపులైన లీకేజీలు**

తరచూ పైపులైన్లకు లీకేజీ ఏర్పడడంతో సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. ఎయిర్ వాల్వుల వద్ద కూడా తాగునీరు వృధా అవుతుంది. లింగపాలెం, ధర్మాజీ గూడెం, సింగగుడెం, గ్రామాలకు నిరంధించే పైపు లైన్ లీకేజీలతో ఎప్పటికప్పుడు ఇబ్బంది పెడుతోంది. సింగ గూడెం గ్రామంలో పంచాయతీ అనుమతులు లేకుండా ఎవరికి వారే ఇష్టానుసారంగా పైపులైన్ల వద్ద గోతులు పెట్టి కుళాయిలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ గోతుల్లో వర్షాలకు నీరు చేరి తాగునీరు కలుషితం అవుతోంది.

**పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు**

గ్రామంలో రక్షిత మంచినీటి పథకాలు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. గ్రామీణ నీటిపారుదల శాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంది. కానీ సింగర్ గూడెం కార్యదర్శి కి చట్టాల పైన, ఇతర శాఖల అధికారులతో సమన్వయంగా పనిచేసే అవగాహన లేమి కారణంగా ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందడం లేదు. రక్షిత మంచినీటి ట్యాంకుల వద్ద చేసిన గోతులు పూర్చకపోవడం, ఓ హెచ్ ఆర్ ట్యాంకులు వద్ద ట్యాప్ ల నుండి నీరు లీకై అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తుంది. ట్యాంకులను శుభ్రం చేసి పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో చెప్పారు.

## విజయడంకా మ్రోగించిన పేరాబత్తుల రాజశేఖరంకి శుభాకాంక్షలు...







**దేవిపట్నం మండల కూటమి నాయకులు..**

**ఇందుకూరులో అంబరాన్నంటిన సంబరాలు..**

**దేవిపట్నం,పెన్ పవర్,మార్చ్4:** దేవిపట్నం మండలం ఇందుకూరులో క్లస్టర్ ఇంచార్జి రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి మాగపు బాబురావు ఆధ్వర్యంలో పేరాబత్తుల రాజశేఖరం గెలుపు సంబరాలు అంబరన్నాంటాయి.భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మండల నాయకులు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి తరపున ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థిగా పోటీ చేసిన పేరాబత్తుల రాజశేఖరంకి ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించిన పట్టభద్రుల ఓటర్లను పేరు,పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి 1,24,702 (62.59 %) ఓట్లు సాధించి, 77,421 ఓట్ల భారీ మెజారిటీ తో విజయం సాధించిన పేరాబత్తుల రాజశేఖరంకి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు, రాష్ట్ర తెలుగు యూవత కార్యదర్శి చవలం శివ రామ కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర రావు, నియోజకవర్గ టీడీపీ మీడియా కోర్డనేటర్ కేశవరపు చంద్ర కుమార్(పండు), మాజీ ఎంపీటీసీలు చారపు రాంబాబు,ముచ్చు చిన్ని,మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి,మండల ఐటీడీపీ కోర్డనేటర్ అంజిరెడ్డి,బూత్ ఇంచార్జి రాచ శ్రీనివాసరెడ్డి,విద్యకమిటీ చైర్మన్ సామిరెడ్డి రామకృష్ణ,పోతుల శివ,పాతల పండు,జొన్నల శ్రీను,పల్లపాటి నాగేశ్వరరావు,జొన్నల నాని, ఈరేటి బ్రాహ్మజీ,అడబాల వెంకన్న, ముచ్చు బాబురావు,ఈరేటి ధనుంజయ్,పుట్టపల్లి మల్లేష్,కర్రీ రాజీవ్,మహిళా నాయకులు ఈరేటి సుజాత, ఈరేటి వరలక్ష్మి, ఈరేటి శివ పార్వతి, జమ్మి కవిత, మూలపర్తి రమాదేవి, ఈరేటి సీతయమ్మ, జళ్ళుమూరి యజ్ఞవతి,గోడలి నీలవేణి, ఛత్రుచర్ల మంగాదేవి, జనసేన నాయకులు కారం దుర్గ ప్రసాద్, కొండ్ల సురేష్, తాల్లూరి పవన్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు తుర్స సుబ్బారావు కూటమి నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు పెద్ద ఎత్తున పాల్గున్నారు.....

## కత్తితో దాడి చేసిన భర్తను రిమాండ్ కి తరలింపు

- మల్కాపురం స్టేషన్ సి.ఐ విద్యాసాగర్




**ములగాడ, పెన్ పవర్, మార్చి 4 :** పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం దుర్గా నగర్ గ్రామం లో భార్యపై అనుమానంతో భర్త కత్తితో దాడి చేశాడు. పోలీ సులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నా యి. గత సంవత్సరం నుంచి విభేదాలతో భా ర్యాభర్తలిద్దరూ వేరువేరుగా ఉంటున్నారని, ఆదివారం రాత్రి ఆమె భర్త ఇంటికి వచ్చి వా గ్వాదానికి దిగాడని ఇద్దరి మధ్య జరిగిన వా దన, ఘర్షణ లో కత్తితో దాడి చేశారని తెలి పా రు. స్థానికులు సహాయంతో గాయాలైన సరస్వ తి (34)కి సమీపనున్న సెంటెన్స్ హాస్పిటల్ లో జాయిన్ చేసి పోలీస్ వారికి సోమవారం సమా చారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనా స్థ లానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు మల్కాపురం పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ఎస్ విద్యాసాగర్. అనంతరం ఆయన మాట్లాడుతూ భార్య భర్తలు ఒకరినొకరు అర్థం చేసుకోవాలి తప్ప వైవాహిక జీవితంలో తప్పొ ప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలి తప్ప చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని మం దలించారు. భార్యపై దాడి చేసిన భర్త మురళికి (38) సోమవారం సాయంత్రం రిమాండ్ కి పంప డం జరిగిందని సీ ఐ.తెలిపారు.

## నకిలీ పోలీస్ ను నమ్మొద్దని ప్రజలకు పోలీసులు వినతి




**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 4. :** ద్వారక ఏ.సి.పి అన్నేపు నరసింహమూర్తి మం గళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ పోలీస్ అని చెప్పి మోసాలకి పాల్పడుతు న్న వ్యక్తిని ఎంవిపి పోలీసులు అదుపులోకి తీ సుకున్నారు విలేకరుల సమా వేశంలో మాట్లా డుతూ పోలీస్ సీజ్డ్ వాహనాలు ను ఇప్పిస్తనని ప్రజలను మో సం చేసిన బాజీ జంక్షన్ లో ఉం టున్న లోచన్ కుమార్ ను అరెస్ట్ చేసామని తెలి పారు లొచన్ కుమార్ అనే వ్యక్తికి గతం లోలో గోపాలపట్నం, ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ లో పలు కేసులు నమోదు అయి ఉన్నాయని తెలి పారు ఇలాంటి వ్యక్తుల పై ప్రజలు అప్రమత్తంగా ఉండా లని కోరారు గతంలో పోలీసు అధికా రులతో తీసుకున్న ఫోటోలు పేపర్ క్లిప్పింగ్స్ చూపించి ప్రజలు దగ్గర డబ్బులు వసూలు చేశాడని పోలీస్ సెజ్డ్ వాహనాలు ఇప్పిస్తా మని నమ్మబలికి సుమారు 69000 వసూలు చేశాడ ని వాటిని రికవరీ చేశామని తెలిపారు అపరి చితుల వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని ఎసిపి అన్నెపు నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు ఇలాంటి వ్యక్తులు పట్ల పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో ఎంవిపి పోలీస్ స్టేషన్ సి.ఐ జె.మురళి,ఎస్సై ధనుంజయ నాయుడు పాల్గొ న్నారు.

## సుజనకోట లో ఘనంగా శ్రీ శ్రీ గంగమ్మ తల్లి మహొత్సవం





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 04.** మండలంలో గల సుజనకోట పంచాయతీ కేంద్రంలో గల శ్రీ శ్రీ గంగమ్మ తల్లి మహొత్సవం సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. గిరిజనుల ఆరాధ్య దైవం అయిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి, భక్తుల కోర్కెల తీర్చే కల్పవల్లిగా విరజిల్లే అమ్మవారి జాతర మహొత్సవం అంగరంగ వైభవంగా ప్రత్యేకంగా నిర్వహించి, మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు అల్లూరి జిల్లా వివిధ మండలాలు మైదాన ప్రాంతం ఒడిస్సా సరిహద్దు ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వారం రోజులుగా నిర్వహించే శ్రీ శ్రీ గంగమ్మ తల్లి పండుగ జాతర మహొత్సవములు కనివిని ఎరుగని రీతిలో సోమవారం రాత్రి గిరిజన సాంస్కృతిక సాంప్రదాయ బద్దంగా భక్తులు ఉదయం నుండి ఉపవాసం చేసి సోమవారం రాత్రి ఘటాలు మోయటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. కోర్కెల తీర్చే ఆరాధ్య దైవ మైన శ్రీ శ్రీ గంగమ్మ తల్లికి మ్రొక్కు బళ్ళు చేసుకున్న భక్తులు బూడియాల వేషధారణతో పాటు ఘటాలు మోయాటం పూర్వం నుండి ఆనవాయితీగా మారిందని భక్తులు పేర్కొంటున్నారు. మహొత్సవం సందర్భంగా ఒడిస్సా రాష్ట్రం ఒడియా నాటకాలు, బుర్రకథ, డాన్స్ బేబీ డాన్స్, గిరిజన సాంస్కృతిక సాంప్రదాయమైన దింసా నృత్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జాతర మహొత్సవం సందర్భంగా స్థానిక మండల రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

# జనసేన ఆవిర్భావ సభ విజయవంతం చేయాలి




**జనసేన జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్**

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 4:** ఈనెల 14న చిత్రాడలో జరిగే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పేర్కొన్నారు. జగ్గంపేటలో కృష్ణవేణి థియేటర్ వద్ద మంగళవారం జనసేన పార్టీ విస్తృతసాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు ఈనెల 14న పిఠాపురం నియోజకవర్గ చిత్రాడ గ్రామంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభ కోసం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆవిర్భావ సభకు జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలన్నారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో నాలుగు కమిటీలు ఏర్పాటు చేశామని ప్రతి కమిటీ లో ఐదుగురు సభ్యులు ఉంటారన్నారు. ఈ కమిటీ ప్రతి గ్రామం వెళ్లి ఆవిర్భావ సభ కి ప్రజలు భారీ స్థాయి లో హాజరు అవ్వడానికి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, ఎంపీటీసీ దొడ్డా శ్రీను, ఎంపీటీసీ గోకేడ రాజా, ఎంపీటీసీ చక్రారావు, జిల్లా కోఆర్డినేటర్ సూరంపాలెం బాలు, సీనియర్ నాయకులు మేడిబోయిన శ్రీను, కుంచె కోటి, కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజు, జగ్గంపేట మండలం అధ్యక్షులు మరిసే రామకృష్ణ, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ నరసింహం, ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్, గంధం ప్రభాకర్, సింగలూరి రాందీపు, పాఠంశెట్టి రమేష్, నల్లల శివ, సత్యంశెట్టి గణేష్, గంటా తేజ, నాయుడు, చల్లా లక్ష్మి, డాక్టర్ నాని, మిరియాల గాంధీ, గోన శివ, సద్గురుమూర్తి, గంటా తేజ, రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, సుంకర శ్రీను, గందం శ్రీనివాస్, అడబాల వీరబాబు ఇతరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ లో స్టేట్ ఫస్ట్ సాధించిన సామ్యూల్ రాజుకు ఘన సత్కారం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 4:** ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ అందుకున్న జగ్గంపేట గ్రామానికి చెందిన దాసం శామ్యూల్ రాజును మంగళవారం స్థానిక శ్రీ కాంప్లెక్స్ ఆవరణలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దాసం శామ్యూల్ రాజు మాట్లాడుతూ విశాఖపట్నం గాజువాక పవర్ జిమ్ లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ 150 కేజీల విభాగంలో మొదటి బహుమతి సాధించి గోల్డ్ మెడల్, బెంచ్ ప్రెష్ వెయిట్ లిఫ్టింగ్ లో 60 కేజీల విభాగంలో రెండవ స్థానం సాధించి సిల్వర్ మెడల్ అందుకున్నానన్నారు. జగ్గంపేట హనుమాన్ పవర్ జిమ్ లో శిక్షణ తీసుకున్నానని మా గురువు కన్నారావు మంచి శిక్షణ, మంచి నేర్పరితనంతో బహుమతులు అందుకునే విధంగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్ మతంశెట్టి సాయిబాబా, విజయ మల్టీమీడియా అధినేత రాజేష్, కోలా సతీష్, గంగాధర్, సంజు, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 4:** జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. ప్రతీ వారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేడిబోయిన శ్రీను, రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, ఎంపీటీసీ దొడ్డా శ్రీను, మాదారపు వీరబాబు, మొగిలి గంగాధర్, అడబాల వీరబాబు, జీవీ నాయుడు, గంటా తేజ, సాయి, చల్లా లక్ష్మి, పోసిబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా పేరాబత్తుల గెలుపు ప్రజా విజయం

**గండేపల్లి మండలం టిడిపి యువ నాయకులు జాస్తి వసంత్**

**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, మార్చి 4:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీచేసిన పేరాబత్తుల రాజశేఖర్ అత్యధిక మెజారిటీతో గెలుపొందటం ముమ్మాటికి ఇది ప్రజా విజయమేనని గండేపల్లి మండలం టిడిపి యువ నాయకులు మరియు మురారి ఉపసర్పంచ్ జాస్తి వసంత్ అన్నారు. మంగళవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకం, విశ్వాసానికి నిదర్శనం పేరాబత్తుల గెలుపు అని అన్నారు. పట్టభద్రుల నమ్మకాన్ని పేరాబత్తుల నిలబెట్టుకుంటారన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ఆయన అంకితభావంతో పనిచేస్తారన్నారు. పేరాబత్తుల గెలుపునకు కృషిచేసిన బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా వసంత్ ధన్యవాదాలు తెలియజేశారు.



## రాజ్యాంగ విరుద్ధంగా పాలన చేస్తున్న చంద్రబాబు రాజీనామా చేయాలి -ఒమ్మి రఘురాం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 4:** రాజ్యాంగ బద్ధంగా పదవులుపొంది, రాజ్యాంగాన్ని అనుసరించి పక్షపాతం కానీ, రాగద్వేషాలు కానీ లేకుండా పాలన చేస్తామని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈరోజు రాజ్యాంగ విరుద్ధంగా కొందరికే పరిపాలన చేస్తామని, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి సానుభూతిపరులకు ప్రత్యక్షంగా పరోక్షంగా మేలు చేసే పనులు చేయొద్దని అలా చేస్తే పాముకు పాలు పోసినట్లే అని పేర్కొనడం రాజ్యాంగాన్ని అతిక్రమించడమే అవుతుందని, దానికి బాధ్యత వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు తన పదవికి రాజీనామా చేయాలని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు ఒమ్మి రఘురామ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సుమారు 14 సంవత్సరాల పైబడి నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేసిన ఆయన ఈరకంగా వ్యాఖ్యానించడం జగన్మోహన్ రెడ్డిగ అన్నా, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వారన్నా ఆయనకున్న భయానికి నిదర్శనం అన్నారు. ఇదంతా చంద్రబాబు సగం మంది అర్హులకు పథకాలు ఎగ్గొట్టే కుట్రలో భాగం అన్నారు. కూటమిలో అధికారం పంచుకున్న జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గానీ, బీజేపీ గానీ ఇప్పటికి స్పందించకపోవడం వారు కూడా రాజ్యాంగ విరుద్ధంగా కొందరికే పాలన అందించనున్నారా? అన్నది స్పష్టం చేయాలన్నారు. చంద్రబాబు ఎప్పుడు అందరివాడు కాదు అని ఆయన దృష్టిలో ప్రజలు అంటే తెలుగుదేశం వారు మాత్రమే అని అందులో జనసేన, బీజేపీ వారు ఉన్నారో లేరో కూడా అనుమానమే అన్నారు. ముఖ్యమంత్రి గా అందరి వాడు ఉండాలని కొందరివాడు కొనసాగడం రాజ్యాంగ విరుద్ధం అని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## గురుకుల విద్యాలయంలో ప్రవేశానికి రేపే చివరి రోజు

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 4 :** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఇంగ్లీషు మీడియం)లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 6 వతేది చివరి రోజు అని జగ్గంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజకుమారి తెలిపారు. మంగళవారం ఆమె ప్రకటన విడుదల చేశారు. ఈ విషయాన్ని అర్హులంతా గమనించి స్థానిక నెట్ సెంటర్ లో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గురుకుల విద్యాలయాలు ప్రత్యేకంగా పేద, నిరుపేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఒక గొప్ప అవకాశమన్నారు. వీటిలో విద్యార్థులు సెల్ ఫోన్ సంస్కృతి నుండి దూరంగా, క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, మంచి ఆరోగ్యం, జీవన శైలి నేర్చుకోవచ్చున్నారు. ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్య, పౌష్టికాహారం, ఉచిత పుస్తకాలు, యూనిఫారాలు, బూట్లు, స్టూడెంట్ స్టేషనరీ, క్రీడలు (ఫుట్బాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ), మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు గురుకుల పాఠశాలలో సంప్రదించాలన్నారు.

## వైసీపీ యువ నాయకుడు తోట రాంజీ పుట్టినరోజు వేడుకల్లో జగ్గంపేట నాయకులు



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 4:** మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం తనయుడు, వైసీపీ జగ్గంపేట నియోజకవర్గ యువ నాయకుడు తోట శ్రీ రాంజీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, కరటూరి వీర్రాజు, గుర్రం మహాలక్ష్మి హాజరై తోట శ్రీ రాంజీ తో కేక్ కట్ చేయించి తినిపించారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట వైసిపి నాయకులు వరుపుల సూరిబాబు, నక్కిరెడ్డి విష్ణు, గిడియాల పెద్దకాపు, పోట్రు వీర్రాజు, గాది కృష్ణ, పైలా చైతన్య, వీర్రాజు, సాపిరెడ్డి సత్తిబాబు, మొగిలి శ్రీను మండపాక బాబి, పల్లపాటి రాజు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

**కూనవరం,పెన్ పవర్,మార్చి 4.**చింతూరు విద్యుత్ సబ్ స్టేషన్ 220/33 కెవి మెయింటెనెన్స్ పనుల నిమిత్తం ఈనెల 5న విద్యుత్ ఆపివేయడం జరుగుతుందని విద్యుత్ ఏఈ రాజ్ కపూర్ తెలిపారు.చింతూరు,కూనవరం,విఆర్ పురం మండలాల విద్యుత్ వినియోగదారులు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని,అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పోలవరం ప్రాజెక్ట్ కార్మికుడు ఆత్మహత్య....

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న...**

**దేవీపట్నం ఎస్ఐ షరీఫ్...**

**దేవీపట్నం,పెన్ పవర్,మార్చ్4:**పోలవరం ప్రాజెక్ట్ సమీపంలో ప్రాజెక్ట్ పనులను నిమిత్తం అస్సాం రాష్ట్రం నుండి వచ్చిన ఓ కార్మికుడు ఆత్మహత్య చేసుకుని మరణించాడు.దేవీపట్నం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఎస్ఐ షరీఫ్ మాట్లాడుతూ.... మండలంలో అంగుళూరు గ్రామంలో పోలవరం ప్రాజెక్టు పనులు నిర్వహిస్తున్న నందిని క్యాంపు వెనుక ఉన్న అటవీ ప్రాంతంలో పోలవరం ప్రాజెక్ట్ పవర్ హౌస్ లో వెల్డింగ్ పని చేస్తున్న అస్సాం రాష్ట్రం బార్పెట జిల్లా హతిన్ పూర్ గ్రామనికి చెందిన హనీదుల్ ఇస్లాం అనే కార్మికుడు చెట్టుకి ఉరి వేసుకుని చనిపోయినట్లు తెలిపారు. మృతుడు గత రెండు సంవత్సరములుగా పోలవరం ప్రాజెక్టులో పని చేస్తున్నాడని అన్నారు.మృతదేహాన్ని పంచనామా నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించామని తెలిపారు.ఈ ఘటనపై పోలవరం ప్రాజెక్టుకు చెందిన లేబర్ కాంట్రాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు పై అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## వయస్సు మళ్ళిన ఆశా వర్కర్లను విధుల నుండి తొలగించాలి

**ఆర్పీఐ నాయకుడు పులి ప్రసాద్ డిమాండ్**



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 4:** వయస్సు మళ్ళిన ఆశ వర్కర్లను విధుల నుండి తొలగించి కొత్త వారికి అవకాశం కల్పించాలని ఆర్పీఐ నాయకుడు పులి ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గొప్పు తవ్వుకుండే వాళ్ళు నాయకులైతే వాళ్లకి లైంగిక వేధింపులు తప్ప మిగిలినవి ఏమీ తెలియదని సిఐటియు సీనియర్ నాయకులని అని చెప్పుకునే బేబి రాణి, జిల్లా అధ్యక్షురాలు పద్మకు పొలాల్లో గొప్పు తవ్వుకుని ఉద్యమాల్లోకి వచ్చి ఉంటారు. అందుకని వాళ్లకు జీవోలు సంగతి తెలియదన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉంటుండగా జీవో నెంబర్ 113ను 2018వ సంవత్సరంలో విడుదల చేశారు. ఆ జీవోలో 60 సంవత్సరాలు నిండిన ఆశా వర్కర్లకు రిటైర్మెంట్ ఇచ్చి ఎటువంటి పెన్షన్లు ఇవ్వరాదని పేర్కొన్నారు. ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఆశా వర్కర్లకు రిటైర్మెంట్ ఎందుకు తీయడం లేదని ప్రశ్నించారు. ఎన్ హెచ్ ఎం సెక్షన్ వారు నిద్రపోతున్నారా లేదా మామూలు మత్తులో మునిగిపోతున్నారా అని విమర్శించారు. కేవలం గొల్లలగుంట గ్రామంలో పనిచేసే ఎ ఎన్ ఎం, ఆశా వర్కర్లపైనే అనేకసార్లు ఎందుకు లైంగిక దాడులు జరుగుతున్నాయని, గతంలో డాక్టర్ రాజశేఖర్ పై ఇదేవిధంగా కేసులు పెట్టి డబ్బులు గుంజుకున్నారని ఆరోపించారు. పోక్సో చట్టం ఏ వయస్సు వాళ్లకు వర్తిస్తుందో కూడా తెలియని పరిస్థిలో బేబి రాణి ఉన్నారన్నారు. కాట్రావులపల్లి ఆసుపత్రికి ఒక చరిత్ర ఉందని అటువంటి ఆసుపత్రి పరువు గొల్లలగుంట ఎఎన్ఎం, ఆశా వర్కర్లు తీసేస్తున్నారన్నారు. కాకినాడ జిల్లాలో ఆశా వర్కర్ల వయసు నిర్ధారణ అధికారి ఎవరైతే ఉన్నారో వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని పులి ప్రసాద్ డిమాండ్ చేశారు.

# చందన వెంకటేశ్వర స్వామికి లక్ష రూపాయలు విరాళం

**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 4:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై యున్న స్వయంభూ క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మంగళవారం స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారి నిలువెత్తు దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.రాజమహేంద్రవరానికి చెందిన డా. పెద్ద మిథున్ చక్రవర్తి డా. ఉషాకిరణ్ దంపతులు ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి 1,00,116 రూపాయలు విరాళంగా అందజేశారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రలతో ఆశీర్వచనం చేయగా ఆలయ ఉప కమిషనర్ ఎన్.ఎస్. చక్రధర్ రావు ఆ కలియుగ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు



# రుషికొండకు బ్లూ ఫ్లాగ్... కథేంటీ



**విశాఖపట్టణం, మార్చి 4, పెన్ పవర్:** విశాఖలోని రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ గుర్తింపును కోల్పోయింది. నిర్వహణపై ఫిర్యాదులు రావడంతో ఎఫ్.ఈ.ఈ గుర్తింపును రద్దు చేసింది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తక్షణమే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిఖపట్నంలోని రుషికొండ బీచ్ 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపును కోల్పోయింది. డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్.ఈ.ఈ) సంస్థ గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేసింది. రుషికొండ బీచ్ నిర్వహణ అధ్వానంగా ఉందని ఎఫ్.ఈ.ఈకి ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఎఫ్.ఈ.ఈ గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేస్తూ చర్యలు తీసుకుంది. దీనికి సంబంధించిన 9 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి..బీచ్ పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోవడం, బట్టలు మార్చుకునే గదుల దగ్గర శుభ్రత లోపించటం, నడక దారి ధ్వంసం అవ్వటం వంటి కారణాల వల్ల బ్లూ ఫ్లాగ్ ట్యాగ్‌ను తొలగించారు.రుషికొండ బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి..బీచ్ నిర్వహణను ప్రైవేటు సంస్థ గాలికొదిలేయడం, పర్యాటక శాఖ అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగానే ఇది జరిగింది..ఈ సర్టిఫికెట్ ఉపసంహరణ తాత్కాలికమేనని, భద్రతా ఆడిట్ తర్వాత బ్లూఫ్లాగ్‌ను పునరుద్ధరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు..రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ ఉపసంహరణపై.. ఏపీ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తక్షణమే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ వివాదంపై ఏపీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను రద్దు చేయలేదు.. తాత్కాలికంగా మాత్రమే ఉపసంహరించారని స్పష్టం చేసింది. సేఫ్టీ ప్రోటోకాల్స్ అప్‌డేట్ చేయాలని.. బ్లూఫ్లాగ్ ఫౌండేషన్ సూచించింది. 2 రోజుల్లో ఆడిట్ తర్వాత పునరుద్ధరిస్తామని ప్రభుత్వం వెల్లడించింది.రుషికొండ బీచ్ వైజాగ్ రైల్వే స్టేషన్ నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. పర్యాటకులను, స్థానికులను బాగా ఆకర్షిస్తుంది. ఈ బీచ్‌ను 'జ్యువెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్' అని కూడా పిలుస్తారు. భారతదేశ బ్లూ ఫ్లాగ్ బీచ్ మిషన్ నుండి రుషికొండ బీచ్‌కు ఎకో లేబుల్ 'బ్లూ ఫ్లాగ్' వచ్చింది. దాంతో ఈ బీచ్‌కు ఇప్పుడు గ్లోబల్ పర్యాటకం మ్యాప్‌లో స్థానం లభించింది..బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పొందిన బీచ్‌లు పర్యాటకులను ఆకర్షిస్తాయి. పర్యాటకుల సంఖ్య పెరగడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుంది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ వల్ల.. ఆయా ప్రదేశాల ప్రతిష్ట పెరుగుతుంది. బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు బీచ్‌ల వద్ద భద్రతా చర్యలను పెంపొందిస్తాయి. లైఫ్ గార్డ్స్, ప్రథమ చికిత్స సౌకర్యాలు వంటివి అందుబాటులో ఉంటాయి.ఈ ట్యాగ్ వల్ల నీటి నాణ్యతను కాపాడతారు. నీటి నాణ్యతను పరీక్షించి పర్యాటకులకు అనుకూలంగా ఉండేలా చూస్తారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు బీచ్‌లు పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా ప్రోత్సహిస్తాయి.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# సాయిరెడ్డి సైలెంట్ పాలిటిక్స్...



**విశాఖపట్టణం, మార్చి 4, పెన్ పవర్:**
సైలెంట్ పాలిటిక్స్ సాగించడం ఓ కళే. ఔను.. అలా సైలెంట్‌గా తమ పని తాము చేసుకుంటూ, మరోవైపు పాలిటిక్స్ లో అంతా చక్కబెట్టడం కొందరు నేతలకు అలవాటేనట. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు.. రాజకీయ విశ్లేషకులు. పాలిటిక్స్ నుండి సైడ్ అయినప్పటికీ అంత త్వరగా ఆ వాసన పోదని చెప్పవచ్చు. ఏపీ రాజకీయ ముఖచిత్రంలో ఆ నేత కీలకంగా వ్యవహరించారు. ఏం జరిగిందో ఏమో కానీ, రాజకీయాల నుండి సైడ్ అయ్యారు. సాగు పనుల్లోకి వెళ్తున్నట్లు చెప్పిన ఆ నేత అప్పుడప్పుడు తళుక్కున మెరుస్తున్నారు. ఇంతకు ఆ నేత ఎవరో కాదు.. మాజీ ఎంపీ, మాజీ వైసీపీ నేత విజయసాయి రెడ్డి.వైసీపీని స్థాపించిన సమయం నుండి మాజీ సీఎం జగన్ కు అన్నీ తానై వ్యవహరించారు సాయిరెడ్డి. జగన్ అడుగులో అడుగులు వేశారు.. పార్టీకి విధేయుడిగా కొనసాగారు. అదే రీతిలో జగన్ కూడా సాయిరెడ్డికి అంతే ప్రాధాన్యత కల్పించారు. వైసీపీ అధికారంలోకి రాగానే కొన్ని నెలలు నెంబర్ ? 2 స్థానంలో సాయిరెడ్డి పేరు వినిపించింది. అయితే పార్టీని బలోపేతం చేసే భాధ్యతను భుజాన ఎత్తుకున్న సాయిరెడ్డి పలు జిల్లాలలో పర్యటించారు. ఎన్నికల సమయంలో సాయిరెడ్డి నెల్లూరు ఎంపీగా పోటీచేశారు. అప్పటికే రాజ్యసభ సభ్యుడిగా గల సాయిరెడ్డి, తన స్వంత జిల్లా నెల్లూరులో అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కానీ ఓటమి పాలయ్యారు.ఎన్నికలలో వైసీపీ ఘోర ఓటమి చెందగా, సాయిరెడ్డి కొద్దిరోజులు పార్టీకి దూరంగా ఉన్నారు. కానీ ఢిల్లీ పాలిటిక్స్ లో చక్రం తిప్పగల సత్తా ఈయన సొంతం. జగన్ కు అన్నీ తానై నడిచిన సాయిరెడ్డి ఎవరూ ఊహించని రీతిలో రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. అంతటితో ఆగక తన రాజ్యసభ పదవి నుండి కూడా సైడ్ అయ్యారు. తనకున్న ఎంపీ పదవితో ఢిల్లీలో పలుకుబడి పెంచుకున్న సాయిరెడ్డి, వైసీపీకి దూరం కావడం నష్టమేనంటారు విశ్లేషకులు. తాను ఇక రాజకీయాల జోలికి రానని, సాగు పనుల్లో నిమగ్నం కానున్నట్లు ఆయన ప్రకటించారు.అయితే సాయిరెడ్డి రాజీనామాపై జగన్ సంచలన కామెంట్స్ చేశారు. రాజకీయాలలో క్యారెక్టర్ ముఖ్యమని జగన్ చెప్పగా, అందుకు సాయిరెడ్డి తనకు క్యారెక్టర్ ఉంది కాబట్టే ఏ ప్రలోభాలకు లొంగలేదని చెప్పుకొచ్చారు. అంతేకాదు వైఎస్ ఫ్యామిలీ ఆస్తుల వివాదం ఓ వైపు సాగుతుండగా, మరోవైపు జగన్ కు దూరమైన సాయిరెడ్డి హైదరాబాద్ లో షర్మిళ ను కలవడం కూడా రాజకీయ దుమారం రేపింది. అయితే రాజీనామా చేసిన కొద్దిరోజులు రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు సాయిరెడ్డి కనిపించినా, తన దగ్గరి నేతలకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పలు పోస్టులు పెడుతున్నారు.ఇది ఆయనకు ఉన్న ఢిల్లీ పరిచయాలు కావడంతో శుభాకాంక్షలు తెలుపుతున్నారని భావించవచ్చు. అయితే ఆదివారం సాయిరెడ్డి ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. అది కూడా తెలంగాణ పర్యటనకు వచ్చిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ జీని స్వాగతం పలికేందుకు సాయిరెడ్డి కూడా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చారు. తనకున్న పాత పరిచయాల ద్వారా సాయిరెడ్డి స్వాగతం పలికేందుకు వచ్చారని చెప్పవచ్చు.ఉపరాష్ట్రపతిని స్వాగతం పలికేందుకు వచ్చిన సాయిరెడ్డి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా, వైసీపీకి చెందిన కొందరు నెగిటివ్ పోస్టులు పెట్టడం విశేషం. సాగు పనుల్లో ఉన్న సాయిరెడ్డి, నేరుగా ఎయిర్ పోర్టుకు వచ్చారని ఆ కామెంట్స్ సారాంశం. రాజకీయాలకు దూరంగా ఉంటారన్న సాయిరెడ్డి బీజేపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని కూడా కొందరు ప్రచారం సాగించారు. ఇన్ని రోజులు వైసీపీ బలోపేతానికి పని చేసిన సాయిరెడ్డిని ఉద్దేశించి వైసీపీకి చెందిన కొందరు ఇలా ప్రచారం చేయడం విశేషం. పాలిటిక్స్ కి దూరమైనంత మాత్రాన వ్యక్తిగత పరిచయాలు ఉండవా అంటూ మరికొందరు సాయిరెడ్డికి అనుకూలంగా కామెంట్స్ చేస్తున్నారు. ఏదిఏమైనా పాలిటిక్స్ కి గుడ్ బై చెప్పిన సాయిరెడ్డి, ముమ్ముందు న్యూటర్న్ తీసుకుంటారేమోనన్న కోణంలో ప్రచారం ఊపందుకుంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# అమరావతికి వైసీపీ జై...



**విజయవాడ, మార్చి 4, పెన్ పవర్:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మూడు రాజధానుల నినాదం. ఈ నినాదంతోనే ఎన్నికలకు వెళ్లిపోయారు. ఎన్నికల్లో ఓడిపోయారు. అయితే ఈ నినాదం వల్లనే ఓడిపోయామని వారు అంగీకరించడం లేదు. కూటమి ప్రభుత్వం ఏకైక రాజధాని.. అది కూడా అమరావతి అన్న నినాదంతో ఎన్నికలకు వెళ్లింది. ఘన విజయం సాధించింది. వచ్చే ఐదేళ్లలో అమరావతికి ఓ రూపు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో వైసీపీ విధానం ఏమిటన్నదానిపై ఆసక్తి ఏర్పడింది. మార్చుకుంటారా ... మూడు రాజధానులకే కట్టుబడి ఉంటారా అని చర్చించుకోవడం ప్రారంభించారు. ఈ సమయంలో మాజీ మంత్రి బొత్స కీలక వ్యాఖ్యలు చేశారు. మండలిలో రాజధాని అంశంపై దుమారం రేగిన తర్వాత బొత్స సత్యనారాయణ ఇద తరహాలో బయట మాట్లాడారు. మూడు రాజదానుల విధానానికే కట్టుబడి ఉన్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు బొత్స సూటిగా సమాధానం ఇవ్వలేదు. మూడు రాజధానుల విధానం అనేది అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయం అన్నారు. ఇప్పుడు మళ్లీ త మపార్టీ మూడు రాజధానులకే కట్టుబడి ఉందా లేదా అన్నది తాము పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. బొత్స సత్యనారాయణ .. కొద్ది రోజుల కిందట తమ విధానం మూడు రాజధానులేనని చెప్పారు. అయితే ఇప్పుడు ఆ విధానానికి కాలం చెల్లిందని.. మళ్లీ పార్టీలో చర్చిస్తామన్నారువైసీపీ 2019 ఎన్నికలకు ముందు రాజధానిని మార్చబోమని ప్రజలకు హామీ ఇచ్చింది. అయితే ఎన్నికలు అయ్యాక మూడు రాజధానులు అని చెప్పి విశాఖకు పాలనను తీసుకెళ్లాలని అనుకున్నారు. కానీ ఐదేళ్ల కాలంలో ఆ పని చేయలేకపోయారు. ఈ మధ్య కాలంలో ఎన్నో వివాదాలు వచ్చాయి. అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని ఇంకా అద్భుతంగా నిర్మిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట మార్చారన్న విమర్శలు వచ్చాయి. అసెంబ్లీలో అమరావతిని ఏకగ్రీవంగా ఆమోదించి కూడా జగన్ .. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులని మార్చారని విమర్శలు వచ్చాయి. అయితే వైసీపీ మాత్రం ముందుకే వెళ్లింది. జ్యుడిషియల్ క్యాపిటల్ గా ప్రకటించిన కర్నూలులోనూ... ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ప్రకటించిన విశాఖలోనూ వైసీపీకి ఒక్క సీటు కూడా రాలేదు. దాంతో ప్రజలకు ఆ నినాదం నచ్చలేదని అర్థమైంది. అయితే వైసీపీ ఎన్నికల తర్వాత మూడు రాజధానుల నినాదం ఎత్తడం లేదు. అదే సమయంలో అమరావతికి కూడా వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. కానీ మద్దతుగా కూడా మాట్లాడటం లేదు. ఈ క్రమంలో బొత్స వ్యాఖ్యల ప్రకారం పార్టీలో చర్చించి అమరావతిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# ఏపీలో రీవెంజ్ పాలిటిక్స్

**విజయవాడ, మార్చి4, పెన్ పవర్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇలాంటి రాజకీయాలు చూడలేదు. ఇప్పుడు కొత్త తరహా పాలిటిక్స్ ను చూస్తున్నాం. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ, విపక్షాలను కేసులతో ఇబ్బందులు పెట్టడం పరిపాటిగా మారింది. ఇక ఇది సంప్రదాయంగా కొనసాగే అవకాశముంది. పార్టీ నాయకత్వాలు ఊరుకున్నా, క్యాడర్ మాత్రం ఊరుకునేట్లు కనిపించడం లేదు. నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు నుంచి పార్టీ నేతలు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర వంటి నేతలను అరెస్ట్ చేసి జైల్లోకి పంపారు. ఇక క్యాడర్ సంగతి చెప్పాల్సిన పనిలేదు. అనేక అక్రమ కేసులు 2019 నుంచి 2024 మధ్య కాలంలో నమోదయ్యాయి.ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. వారు మాత్రం ఎందుకు ఊరుకుంటారు. చట్ట ప్రకారం అరెస్ట్ లు చేస్తామని చెబుతున్నప్పటికీ రివెంజ్ మాత్రం తప్పదన్న సూచనలు కూటమి ప్రభుత్వం బలంగా వినిపిస్తుంది. వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను కలవరపెడుతున్నాయి. అయితే అరెస్ట్ లకు నాడు టీడీపీ కానీ, నేడు వైసీపీ నేతలు కాని భయపడటం లేదు. ఇప్పటికే నందిగం సురేశ్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళిలు అరెస్టయ్యారు. వరస కేసులు నమోదు అవతుండటంతో ఎప్పుడు ఎవరు అరెస్ట్ అవుతారోనన్న టెన్షన్ ఉన్నప్పటికీ వైసీపీ నేతలు మానసికంగా తమ అరెస్ట్ తప్పదని సిద్ధమయినట్లే కనిపిస్తుంది.ఇటు టీడీపీ, వైసీపీ క్యాడర్ మాత్రం తగ్గడం లేదు. అరెస్ట్ చేయాల్సిందేనంటూ వత్తిడి తెస్తున్నారు. తమను ఇబ్బంది పెట్టిన వారిని వదలొద్దంటూ టీడీపీ సోషల్ మీడియాలో క్యాడర్ హెచ్చరికలు జారీ చేస్తుంది. పలానా వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారో చెప్పాలంటూ నేరుగా ప్రశ్నిస్తూ పార్టీ అధినాయకత్వానికే సవాళ్లు విసురుతుంది. అధికారంలోకి వచ్చి పది నెలలు దాటుతున్నా ఇంకా అరెస్ట్ చేయకపోవడమేంటని నిలదీస్తున్నారు. పేర్లు పెట్టి మరీ వారిని అరెస్ట్ చేయాలని, వారు అధికారంలో ఉండగా ఏలా మాట్లాడారో ఆ వీడియోలను తమ సోషల్ మీడియా అకౌంట్లో పోస్టు చేస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వంపై కూడా వత్తిడి పెరుగుతందనే చెప్పాలి.ఇక వైసీపీ క్యాడర్ కూడా ఏమాత్రం తగ్గడం లేదు. కానివ్వండి.. అరెస్ట్ చేయండి.. మేం సిద్ధం.. తాము అధికారంలోకి రాగానే మీరు కూడా లోపలికి వెళ్లాల్సి ఉంటుందని, అందుకు సిద్ధంగా ఉండాలంటూ సోషల్ మీడియాలో వార్నింగ్ ఇస్తున్నారు. తాము కూడా బ్లూ బుక్ ను మెయిన్ టెయిన్ చేస్తున్నామని, అందరి పేర్లను నోట్ చేసుకుంటున్నామని చెబుతున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులను చూసి వైసీపీ అధినేత జగన్ కూడా తన దైన శైలిలో స్పందించారు. ఎవరినీ వదిలిపెట్టబోనని జగన్ పదే పదే హెచ్చరిస్తున్నారు. తమ పార్టీ కార్యకర్తలను వేధించిన వారిని వదిలిపెట్టబోమని, కొట్టారు తీసుకున్నామని, తిరిగి ఇవ్వడంగ్యారంటీ అని ప్రకటిస్తున్నారు. దీంతో ఎవరు అధికారంలోకి వచ్చినా మరొకరు జైలులోకి వెళ్లక తప్పని పరిస్థితి ఏపీలో నెలకొంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# పోసానిపై 20కు పైగా కేసులు
# స్టేషన్స్ టూర్ లో కృష్ణమురళి

**విజయవాడ, మార్చి 4, పెన్ పవర్:** సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పోలీసులు కేసు నమోదయ్యాయి. నరసరావుపేట, బాపట్ల, అనంతపురం, శ్రీకుకుళం, విజయవాడ వంటి చోట్ల కేసులు నమోదయ్యాయి. దాదాపు 30కి పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. అయితే ఇందులో పథ్నాలుగు కేసులు నమోదయినట్లు చెబుతున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ పోసాని కృష్ణమురళిపై వరస కేసులు నమోదు కావడంతో ఆయన ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదంటున్నారు. ఒకదాని తర్వాత మరొక కేసు పోసాని మెడకు చుట్టుకుంటుంది.గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పోసాని కృష్ణమురళి చేసిన కామెంట్స్ నేడు ఆయన పాలిట శాపంగా పరిణమించాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తో పాటు వారి కుటుంబసభ్యులను దూషించిన కేసులు వరసగా నమోదయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఫిర్యాదులు చేసినా నాడు పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వరస కేసులు పోలీసులు నమోదవుతున్నాయి. దీంతో పోసాని కృష్ణమురళిని ఏపీ అంతటా తిప్పుతూ జైల్లను మార్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఇప్పటికే పథ్నాలుగు నుంచి పదిహేడు కేసులు నమోదయ్యాయి. రాజంపేట సబ్ జైలులో ఉన్న పోసాని కృష్ణమురళిని ప్రస్తుతం పీటీ వారెంట్ పై నరసరావుపేటకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరొకచోటకు.. ఇలా ఏపీ అంతా ఆయనపై కేసులు నమోదు కావడంతో దాదాపు అన్ని సబ్ జైళ్లను చూపించే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఒక కేసులో బెయిల్ వచ్చినా, మరొక కేసు రెడీగా ఉండటంతో ఆయన నాలుగు గోడల మధ్య నుంచి ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదని న్యాయనిపుణులు సయితం అంగీకరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోసానిపై వివిధ స్టేషన్లలో 30 పైగా ఫిర్యాదులు పోలీసులకు అందాయి. వాటిల్లో 17 కేసులు నమోదయ్యాయి. లేటెస్ట్‌గా మూడు జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు రాజంపేట జైలుకి వెళ్లారు. గుంటూరుజిల్లా నరసరావుపేట టూ టౌన్ పోలీసులు, అనంతపురం రూరల్, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు.. పోసానిని తమకు అప్పగించాలని రాజంపేట జైలు అధికారులకు పీటీ వారెంట్లు అందించారు. పోసానిని అప్పగిస్తే తీసుకెళ్లేందుకు వాహనాలు కూడా సిద్ధం చేసుకున్నారట.మూడు జిల్లాల పోలీసులు ఒకేసారి రావడంతో.. ముందుగా పోసానిని ఎవరికి అప్పగించాలనే దానిపై రాజంపేట పోలీసులు ఉన్నతాధికారులతో చర్చించారు. నిబంధనలు పరిశీలించిన అనంతరం పోసానిని పల్నాడుజిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. వైద్య పరీక్షల అనంతరం పోసానిని నరసరావుపేటకు తరలించారు. వరుసగా కేసులు.. పీటీ వారెంట్లు పోసానిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.పోసానితో పాటు వైసీపీ నేతలపై తీవ్రంగా మండిపడ్డారు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి. పోసాని ఒక మూర్ఖుడు. పోసాని లాంటి వాళ్లతో అప్పుడు తిట్టించి ఇప్పుడు గగ్గోలు పెడతారా? అని నిలదీశారు. తప్పు చేసిన వాళ్లను ఈ ప్రభుత్వం వదిలిపెట్టదన్నారుమొత్తం మీద పోసాని ఏపీ టూర్ వేయక తప్పదన్న సెటైర్లు సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# ప్రభుత్వ ప్రచారానికి ప్రైవేట్ ఏజెన్సీలు

**విజయవాడ, మార్చి 4, పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించనుంది. అందుకోసం ఏజెన్సీ నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునేందుకు మార్చి 11వ తేదీన తుది గడువుగా నిర్ణయించింది. గడువులోగా దరఖాస్తు చేసుకున్న ఏజెన్సీల్లో ఒక దాన్ని ఎంపిక చేయనుంది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ప్రచారం చేసేందుకు సమర్థవంతమైన ప్రైవేట్ ఏజెన్సీని నియమించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఎంపిక కోసం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుకు మార్చి 11వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. దరఖాస్తు చేసుకోవాల్సిన ఏజెన్సీలకు కొన్ని నిబంధనలను నిర్దేశించింది.ఆసక్తిగల ఏజెన్సీలు ఏడాదికి రూ.50 కోట్లు చొప్పున గత మూడేళ్లు టర్నోవర్ కలిగి ఉండాలి. అలాగే కనీసం 100 మంది జర్నలిజం, మీడియాలో నిష్ణాతులైన ఉద్యోగులు ఉండాలనే నిబంధనలు విధించింది. వీటితో పాటు సమాచార శాఖ అధికారులు పలు నిబంధనలు పెట్టారు. ఈ నిబంధనలకు సరిపోయిన ఏజెన్సీలు మాత్రమే ప్రభుత్వానికి ప్రచారం చేసేందుకు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుంది. ఆ నిబంధనలు లేకపోతే, అటువంటి ఏజెన్సీలు తిరస్కరణకు గురవుతాయి. ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం ఏటా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటారు. అయితే జనవరిలోనే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఏర్పాటుపై ప్రకటన విడుదల చేసినప్పటికీ, పరిపాలన పరమైన అంశాల్లో సరవణలు చేసి మళ్లీ తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు.ఎంపికైన ఏజెన్సీ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి. సంప్రదాయ మీడియాతో పాటు దురదర్శన్, రేడియో, సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలతో పాటు ఇతర ప్రముఖ భాషల్లోనూ ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వ పాలన, అభివృద్ధిపై కథనాలను ఆయా మీడియాల్లో వచ్చేలా చూడాలి.మీడియా కవరేజ్, ట్రాకింగ్, విశ్లేషణ చేయడంతో పాటు వివిధ శాఖలకు చెందిన వార్తలను మీడియా సంస్థలకు తెలియజేయాల్సి ఉంటుంది. అవసరం మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మీడియా ప్రముఖులతో ట్రిప్‌లను నిర్వహించాలి. సీఎంతో పాటు మంత్రులు, ఉన్నతాధికారుల ఇంటర్వ్యూలు ప్రముఖ వార్తా పత్రికలు, టీవీలు, ఎఫ్ఎం రేడియో చానళ్లలో వచ్చేలా చూడాలి. దేశ, విదేశాల్లోని మీడియా రంగ ముఖ్యలతో ప్రభుత్వ సమావేశాల గురించి తెలియజేయాలి. ప్రభుత్వ సానుకూల, ప్రతికూలతలపై ప్రజాభిప్రాయం సేకరించాల్సి ఉంటుంది. వాటికి అనుగుణంగా వ్యూహాలను సిఫార్సు చేయాల్సి ఉంటుంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఎఫెక్ట్..
# పాకిస్థాన్‌కు కొత్త కెప్టెన్

పాకిస్థాన్ టీ20 కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్‌కు షాక్

రిజ్వాన్‌ను తప్పించి సల్మాన్ అలీ అఘాకు పగ్గాలు

కివీస్‌తో ఐదు టీ20లు, మూడు వన్డేల కోసం జట్ల ప్రకటన

వన్డే కెప్టెన్సీ మాత్రం రిజ్వాన్‌కే అప్పగించిన పీసీబీ



పాకిస్థాన్ టీ20 కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు గట్టి షాక్ ఇచ్చింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం న్యూజిలాండ్‌కు వెళుతున్న పాకిస్థాన్ టీ20 జట్టుకు కెప్టెన్‌గా రిజ్వాన్‌ను తప్పించి సల్మాన్ అలీ అఘాకు పగ్గాలు అప్పగించింది. అయితే, మూడు వన్డేల సిరీస్‌కు మాత్రం రిజ్వానే కెప్టెన్సీ చేస్తాడని పీసీబీ వెల్లడించింది. మార్చి 16 నుంచి కివీస్‌తో పాక్ ఐదు టీ20లు, ఆ తర్వాత మూడు వన్డేలు ఆడనుంది.ఇక తాను ఆతిథ్యమిస్తున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్ ఘోరంగా విఫలమైన సంగతి తెలిసిందే. ఒక్క విజయం కూడా నమోదు చేయకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ నేపథ్యంలోనే జట్టులో కీలక మార్పుల దిశగా పీసీబీ అడుగులు వేస్తోంది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ కూడా ఉన్నందున ఇప్పటినుంచే చర్యలు తీసుకుంటోంది.కివీస్‌తో టీ20, వన్డే సిరీస్‌లకు పాక్ స్క్వాడ్ ఇలా..

టీ20 జట్టు: హసన్ నవాజ్, ఒమైర్ యూసుఫ్, మహ్మద్ హారీస్ అబ్దుల్ సమద్, సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), ఇర్ఫాన్ నియాజీ, ఖుష్దిల్ షా, షాదాబ్ ఖాన్ అబ్బాస్ అఫ్రిది, జహందాద్ ఖాన్, మహ్మద్ అలీ, షాహీన్

షా అఫ్రిది, హారీస్ రవూఫ్, సుఫియాన్, సుఫియాన్ ముఖీం, అబ్రార్ అహ్మద్, ఉస్మాన్ ఖాన్వన్డే జట్టు: మహ్మద్ రిజ్వాన్ (కెప్టెన్), సల్మాన్ అలీ అఘా, అబ్దుల్లా షఫీక్, అబ్రార్ అహ్మద్, అకీఫ్ జావేద్, బాబర్ అజామ్, ఫహీమ్ అష్రఫ్, ఇమామ్-ఉల్-హక్, ఖుష్దిల్ షా, మహ్మద్ అలీ, మహ్మద్ వసీం జూనియర్, ఇర్ఫాన్ నియాజీ, సుఫియాన్ ముఖీం, తయ్యబ్ తాహిర్, నసీమ్ షా.

# హాఫ్ సెంచరీతో ఆస్ట్రేలియాను నిలబెట్టిన స్టీవ్ స్మిత్



దుబాయ్ వేదికగా ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య జరుగుతున్న సెమీ ఫైనల్ మ్యాచ్ పోటాపోటీగా జరుగుతుంది. ఓ వైపు వికెట్లు తీసి భారత బౌలర్లు రాణిస్తుంటే.. మరోవైపు కంగారూల కెప్టెన్ స్టీవ్ స్మిత్ భారత బౌలింగ్ కు ఎదురొడ్డి నిలుస్తున్నాడు. అజేయ హాఫ్ సెంచరీ చేసి జట్టును ముందుకు తీసుకెళ్తున్నాడు. కఠినమైన దుబాయ్ పిచ్ పై 68 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసి జట్టును ఆదుకున్నాడు. ఈ మ్యాచ్ లో రెండు సార్లు స్మిత్ ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. షమీ రిటర్న్ క్యాచ్ పట్టకపోవడం వలన బతికిపోయిన స్మిత్.. అంతకముందు బంతి స్టంప్స్ కు తగిలినా బెయిల్స్ పడకపోవడంతో ఊపిరి పీల్చుకున్నాడు. ఈ రెండు అవకాశాలను బాగా ఉపయోగించుకున్న స్మిత్ ఆసీస్ ను దగ్గరుండి నడిపిస్తున్నాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడుతూ ప్రస్తుతం 60 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. స్మిత్ ఇన్నింగ్స్ లో నాలుగు ఫోర్లు ఒక సిక్సర్ ఉన్నాయి. స్మిత్ తో పాటు ట్రావిస్ హెడ్ రాణించడంతో ప్రస్తుతం ఆస్ట్రేలియా 28 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. క్రీజ్ లో స్మిత్ (60), అలెక్స్ క్యారీ (1) ఉన్నారు. హెడ్ ఉన్నంతసేపు వేగంగా ఆడి 33 బంతుల్లో 39 పరుగులు చేసి వరుణ్ చక్రవర్తి బౌలింగ్ లో ఔటయ్యాడు. కొనొల్లి(0), ఇంగ్లీస్ (11) విఫలమయ్యారు, లబు షేన్ 29 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. భారత్ బౌలర్లలో జడేజా రెండు వికెట్లు తీసుకున్నాడు.

# గిల్ అత్యుత్సాహం.. హెడ్ క్యాచ్ అందుకున్న వెంటనే అంపైర్ వార్నింగ్



దుబాయ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్లో టీమిండియా వైస్ కెప్టెన్ శుభమాన్ గిల్ కు అంపైర్ వార్నింగ్ ఇచ్చాడు. వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో తొమ్మిదో ఓవర్ రెండో బంతిని భారీ షాట్‌కు యత్నించి హెడ్.. గిల్ చేతికి చిక్కాడు. హెడ్ లాంగాఫ్ దిశగా కొట్టిన ఈ షాట్ ను గిల్ పరిగెత్తుకుంటూ వస్తూ క్యాచ్ అందుకున్నాడు. అద్భుతంగా పట్టిన ఈ క్యాచ్ తో గిల్ ఒక్కసారిగా హీరో అయిపోయాడు. అయితే అంపైర్ చేతిలో మాత్రం వార్నింగ్ తప్పలేదు. పరిగెత్తుకుంటూ క్యాచ్ అందుకున్న గిల్ బంతిని కాసేపైనా చేతిలో ఉంచుకోకుండా వెంటనే కిందకి పడేశాడు. క్యాచ్ సరిగానే అందుకున్నప్పటికీ అంపైర్ ఓవర్ తర్వాత గిల్ ను దగ్గరకు పిలిచి బంతిని కాసేపైనా చేతిలో ఉంచుకోమని సూచించాడు. భవిష్యత్తులో గిల్ అత్యుత్సాహం వలన క్యాచ్ మిస్ చేసే అవకాశం ఉందని నెటిజన్స్ జాగ్రత్త చెబుతున్నారు. ఏమైనప్పటికీ గిల్ క్యాచ్ తో 54 పరుగుల వద్ద ఆస్ట్రేలియా రెండో వికెట్ కోల్పోయింది.ప్రమాదకర ట్రావిస్ హెడ్ (39బీ 33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) ఔటయ్యాడు. బౌండరీలతో విరుచుకు పడుతూ జోరు మీదున్న ట్రావిస్ హెడ్ (39)ను వరుణ్ చక్రవర్తి పెవిలియన్‌కు పంపాడు. ఈ మ్యాచ్ స్మిత్ తో పాటు ట్రావిస్ హెడ్ రాణించడంతో ప్రస్తుతం ఆస్ట్రేలియా 37 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. క్రీజ్ లో అలెక్స్ క్యారీ (39), మ్యాక్స్ వెల్ (1) ఉన్నారు. హెడ్ ఉన్నంతసేపు వేగంగా ఆడి 33 బంతుల్లో 39 పరుగులు చేసి వరుణ్ చక్రవర్తి బౌలింగ్ లో ఔటయ్యాడు. కొనొల్లి(0), ఇంగ్లీస్ (11) విఫలమయ్యారు, లబు షేన్ 29 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. భారత్ బౌలర్లలో జడేజా, షమీ రెండు వికెట్లు తీసుకున్నారు. వరుణ్ చక్రవర్తికి ఒక వికెట్ లభించింది.



మీనాక్షి చౌధర్ ఎక్కడ ఫ్యాషన్ పర్ఫెక్ట్‌గా ఉంటుంది

# ఆర్సీ17లో సమంత.. ఛాన్స్ ఉందంటారా..?

గేమ్ ఛేంజర్ తర్వాత రామ్ చరణ్ బుచ్చి బాబు డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ తో పిరియాడికల్ మూవీగా వస్తుందని తెలుస్తుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా జాన్వి కపూర్ ని లాక్ చేశారు. ఇక ఈ సినిమా తర్వాత రామ్ చరణ్ సుకుమార్ డైరెక్షన్ లో సినిమా లైన్ లో పెట్టాడు. ఆల్రెడీ రంగస్థలం తో సూపర్ హిట్ అందుకున్న ఈ కాంబో మరో సినిమాకు రెడీ అవుతుంది.రామ్ చరణ్ తో సుకుమార్ చేసే సినిమా కథ కూడా గ్లోబల్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. పుష్ప 2 తర్వాత సుకుమార్ చేయబోతున్న సినిమా కాబట్టి మామూలుగానే ఈ సినిమా మీద అంచనాలు భారీగా ఉంటాయి. ఐతే వాటికి ఏమాత్రం తగ్గకుండా సుకుమార్ కథ రాసుకుంటున్నాడని తెలుస్తుంది. ఐతే ఆర్సీ 17 సినిమాలో మిగతా కాస్టింగ్ కూడా క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది.ముఖ్యంగా హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలా అన్న డిస్కషన్ మొదలైంది. పుష్ప లో చేసిన రష్మిక మందన్నానే ఫస్ట్ ఛాయిస్ అని తెలుస్తుంది. ఎలాగు సుకుమార్ తో మంచి ర్యాపో ఉంది కాబట్టి రష్మిక ఈ సినిమా చేసే అవకాశం లేకపోలేదు. ఐతే అమ్మడి డేట్స్ అడ్జెస్ట్ అవుతాయా లేదా అన్నది తెలియాల్సి ఉంది. ఇక మరోపక్క రష్మిక కాకపోతే సమంత ని ఈ సినిమాలో హీరోయిన్ గా తీసుకోవాలని అనుకుంటున్నారట.సమంత ఆల్రెడీ రంగస్థలంలో రామలక్ష్మి పాత్ర చేసింది. అందుకే రాం చరణ్ సినిమాకు హిట్ కాంబోని రిపీట్ చేయాలని చూస్తున్నారట. ఐతే సమంత ఈమధ్య తెలుగు సినిమాలు చేయట్లేదు. అమ్మడు పూర్తిగా బాలీవుడ్ మీద ఫోకస్ చేస్తుంది. ఐతే సమంత కి ఛాన్స్ ఇచ్చినా చేస్తుందా అన్న గ్యారెంటీ అయితే లేదు.ఐతే ఆర్సీ 17 సినిమాలో సమంత నటిస్తే మాత్రం ప్రాజెక్ట్ కి ప్లస్ అవుతుందని చెప్పొచ్చు. సమంత తప్పకుండా ఈ ఛాన్స్ అందుకుంటే మరో గొప్ప అవకాశం చేజిక్కించుకున్నట్టే అవుతుంది. మరి సమంత సుకుమార్ రామ్ చరణ్ కాంబో ఫిక్స్ అవుతుందా లేదా అన్నది చూడాలి. సమంత ప్రస్తుతం బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. తెలుగులో ఆమె నిర్మాతగా మా ఇంటి బంగారం సినిమా ఒకటి అనౌన్స్ చేసింది కానీ ఆ సినిమా ఏమయ్యిందో ఇప్పటివరకు తెలియలేదు. ఐతే టాలీవుడ్ లో సినిమా చేస్తే తన రేంజ్ కి తగిన సినిమా చేయాలని అనుకుంటుంది సమంత.





సోనారిక యొక్క అద్భుతమైన ఫోటోలుబీ తప్పక చూడవలసిన అందం!

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com